పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన మాజీ మంత్రి

నవతెలంగాణ -వేములపల్లి



మండల కేంద్రంలోని ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రాన్ని మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే భాస్కరరావు సోమవారం సందర్శించి పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ పట్టభద్రులందరూ బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి రాకేష్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. పోలింగ్ సరళిపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కరుణాకర్ రెడ్డి, శ్రీ రామ్ రెడ్డి, చిర్ర మల్లయ్య, కృపాకర్ రావు,కట్ట మల్లేష్ గౌడ్ ,వెంకట్ నారాయణ , గుర్వారావు,వెంకటేశ్వర్లు ,గోపాలరావు ,తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

1

నల్లగొండ

మంగళవారం | మే 28 , 2024 | www.navatelangana.com

ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో 31న కారు బహిరంగ వేలం

నవతెలంగాణ-నకిరేకల్

2022 నవంబర్‌లో ఎక్సైజ్ కేసులో పట్టుబడిన కారును ఈ నెల 31న బహిరంగ వేలం వేయనున్నట్లు ఎక్సైజ్ సీఐ ఎం. మల్లయ్య తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వేలంపాటకు హాజరయ్యే వ్యక్తులు టోకెన్ అమౌంట్ రూ.2.50 లక్షలు ఈనెల 31వ తేదీ ఉదయం 10 గంటల లోపు ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ చెల్లించిటోకెన్ తీసుకొని వేలంలో పాల్గొనాలని కోరారు. ఆసక్తిగలవారు వాహనాన్ని తనిఖీ చేసుకోవచ్చని, మరిన్ని వివరాల కోసం 8712658948, 8500 304159 నెంబర్ ను సంప్రదించాలని కోరారు.



మిర్యాలగూడలో..

- పోటెత్తిన పట్టభద్రులు...కేంద్రాల్లో బారులు
- ఓటుకు నోటు పంచిన కాంగ్రెస్, బీఆర్ఎస్
- పోలింగ్ సరళిని పరిశీలించిన కలెక్టర్, అదనపు కలెక్టర్



నల్లగొండలో...ఓటేసిన కలెక్టర్

ప్రశాంతంగా ముగిసిన పట్టభద్రుల పోలింగ్

నవతెలంగాణ-మిర్యాలగూడ

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక పోలింగ్ ఉమ్మడి నల్గొండ జిల్లాలో ప్రశాంతంగా ముగిసింది. ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా ప్రధాన పట్టణాలలో పోలింగ్ కేంద్రాలలో ఏర్పాటు చేయగా ఓటు వేసేందుకు పట్టభద్రులు పోటెత్తారు. ఉదయం 8 గంటలకు ప్రారంభమైన పోలింగ్ సాయంత్రం నాలుగు గంటల వరకు కొనసాగింది. అప్పటివరకు అన్ని పోలింగ్ కేంద్రాలలో పట్టభద్రులు ఓటు వేసేందుకు బారులు తీరారు. ప్రధానంగా రెండు ప్రధాన పార్టీలు కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు ఓటుకు 500 రూపాయలు చొప్పున పంపిణీ చేశారు. కాంగ్రెస్ పోలింగ్ కేంద్రాల వారిగా ఓటర్లకు నగదు పంచగా బీఆర్ఎస్ నాయకులు వార్డుల వారిగా నగదు పంపిణీ చేశారు. బ్యాలెట్ పేపర్ పెద్దగా ఉండడంతో ఓటర్లు ఓటు వేసేందుకు కొంత ఇబ్బంది పడ్డారు. అత్యధిక మంది ఓటర్లు పోటీ చేసిన ఎక్కువమంది అభ్యర్థులకు ప్రాధాన్యత ఇవ్వడంతో ఓటింగ్ ప్రక్రియకు సమయం పట్టింది దీంతో ఓటర్లు కేంద్రాల వద్ద పెద్ద ఎత్తున బారులు తీయగా గంటల తరబడి క్యూలైన్లో నిలబడి ఓటు వేశారు. పోలింగ్ సరళిని కలెక్టర్ దాసరి హరిచందన, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీనివాస్ పరిశీలించారు. ఎక్కువమంది ఓటర్లు ఉన్న పోలింగ్ కేంద్రాల్లో మహిళలు పురుషులను వేర్వేరుగా చేసి పోలింగ్ తొందరగా అయ్యేలా చర్యలు తీసుకున్నారు. ప్రతి రెండు గంటలకు ఓసారి పోలింగ్ సరళిని అధికారులు పర్యవేక్షించారు.

నల్లగొండటౌన్ : ఖమ్మం-నల్గొండ-వరంగల్ ఉమ్మడి జిల్లాల్లో సోమవారం జరిగిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల పోలింగ్ నల్లగొండ జిల్లాలో ప్రశాంతంగా ముగిసింది. ఈ ఉపఎన్నికలో మొత్తం 49 మంది పోటీలో ఉండగా కాంగ్రెస్ తరఫున తీన్మార్ మల్లన్న, భారాస అభ్యర్థిగా రాకేష్ రెడ్డి, బిజెపి అభ్యర్థిగా ప్రేమేందర్ రెడ్డి ప్రధానంగా బరిలో నిలిచారు. ఈ ఎన్నికలో మూడు ఉమ్మడి జిల్లాల పరిధిలో 4,63,839 మంది పట్టభద్రులు ఓటు హక్కు కలిగి ఉన్నారు. ప్రాధాన్యత ఓటు పద్ధతి అయినందున ఈవీఎంలను వినియోగించే అవకాశం లేకపోవడంతో బ్యాలెట్ పద్ధతి పోలింగ్ జరిగింది. ఓటర్లు పోలింగ్ కేంద్రంలో అధికారులు ఇచ్చిన వైలెట్ రంగు పెన్నుతో ప్రాధాన్యతను టిక్ చేశారు. ఇటీవల లోక్సభ ఎన్నికల్లో ఎడమచేతి చూపుడువేలుకు సిరా చుక్క పెట్టినందువల్ల ఈ ఎన్నికల్లో ఎడమచేయి మధ్యవేలుకి వేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా పోలీసులు చర్యలు చేపట్టారు. మద్యం దుకాణాలు మూసివేసి పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించారు. సాయంత్రం 4 గంటల వరకు వరుసలో నిలబడిన వారందరికీ ఓటు వేసే అవకాశం కల్పించారు. జూన్ 5న పట్టభద్రుల కోటా ఎమ్మెల్సీ ఉపఎన్నిక ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. ఈ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి 2021 మార్చిలో జరిగిన ఎన్నికలో బీఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డి విజయం సాధించారు. గతేడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఆయన జనగామ నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందడంతో ఈ స్థానానికి రాజీనామా చేశారు. దీంతో ఉప ఎన్నిక అనివార్యమైంది.



నల్లగొండలో..



నల్లగొండలో..

దేవరకొండ నియోజకవర్గంలో 73.56 శాతం పోలింగ్

దేవరకొండ : దేవరకొండ రెవెన్యూ డివిజన్ పరిధిలో సోమవారం పట్టభద్రుల ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. ఎమ్మెల్సీ ఎన్నికలలో 52 మంది అభ్యర్థులు బరిలో ఉన్నప్పటికీ ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ పార్టీల అభ్యర్థుల మధ్య పోటీ తీవ్రంగా ఉంది . వామపక్షాలు బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న ,బీఆర్ఎస్ అభ్యర్థి రాకేష్ రెడ్డి మధ్య ప్రధాన పోటీ నెలకొంది. రెవెన్యూ డివిజన్ పరిధిలోని 10 మండలాల్లో 11,626 మంది ఓటర్లకు గాను పురుషులు 8063 మంది, మహిళలు3563 మంది ఓటర్లు ఉన్నారు. 15 పోలింగ్ కేంద్రాలలో 8,552 మంది (73.56 శాతం) పోలింగ్ నమోదయింది. వీరిలో పురుషులు 6055 , మహిళలు 2497 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఉదయం 7 గంటలకు ప్రారంభమైన పోలింగ్ 10 గంటల వరకు1105 మంది(9.5 శాతం) ఓటు హక్కును వినియోగించుకున్నారు. 12 గంటల వరకు3232 మంది(27.79 శాతం) పోలింగ్ నమోదయింది. సాయంత్రం 2 గంటలకు వరకు 5,755 (49.50 శాతం) మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. వీరిలో పురుషులు3865, మహిళలు 1890 మంది ఉన్నారు. జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలోని 592 పోలింగ్ కేంద్రంలో ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలోని 593 పోలింగ్ కేంద్రంలో ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ సందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక్ దేవరకొండ, చింతపల్లి ,కొండమల్లేపల్లి ,గుడిపల్లి ,పీఏ పల్లి, నేరేడు గోము ,చందంపేట, డిండి మండల కేంద్రాలలోని పోలింగ్ కేంద్రాలలో పోలింగ్ సరలిని పరిశీలించారు. పోలింగ్ అనంతరం బ్యాలెట్ బాక్స్‌లను నల్లగొండకు తరలించారు. జూన్ 5వ తేదీన లెక్కింపు నిర్వహించనున్నారు.



దేవరకొండ

నకిరేకల్ లో 73.78శాతం పోలింగ్ నమోదు

నకిరేకల్ : నకిరేకల్ మండలంలో ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి పట్టభద్రుల ఓటర్లు 3521 మంది గాను 2598 మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకొని 73.78 శాతం పోలింగ్ నమోదు చేశారు మండల వ్యాప్తంగా 2251 పురుషులకు గాను 1673 మంది, 1270 మహిళలకు గాను 925 మంది మహిళలు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు.



నకిరేకల్‌లో

అదేవిధంగా స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం తన సతీమణి వేముల పుష్పతో పట్టణకేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ తన సతీమణి దైద స్వప్నతో, బీసీ కార్పొరేషన్ మాజీ చైర్మెన్ పూజర్ల శంభయ్య తన సతీమణి పూజర్ల ఉత్తరతో, గొర్రెల, మేకల పెంపకదారుల కార్పొరేషన్ మాజీ చైర్మెన్ దూదిమెట్ల బాలరాజు తన సతీమణి రాజేశ్వరితో కలిసి పట్టభద్రుల ఓటు హక్కును వినియోగించుకున్నారు. దైదరవీందర్ జెడ్పీహెచ్‌లోని పోలింగ్ కేంద్రంలో పోలింగ్ సరళిని పరిశీలించారు.

చిట్యాల టౌన్ : వరంగల్, ఖమ్మం, నల్లగొండ పట్టభద్రుల శాసనమండలి ఎన్నికలు సోమవారం ప్రశాంతంగా ముగిశాయి. చిట్యాల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన మూడు పోలింగ్ కేంద్రాలలో మండలంలోని పట్టభద్రులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. 567 పోలింగ్ బూత్ లో 1017ఓట్లకు గాను 781 ఓట్లు , 568 పోలింగ్ బూత్ లో 1016 ఓట్లకు 777 ఓట్లు, 569 పోలింగ్ బూత్ లో 992 ఓట్లకు 768 ఓట్లు పోలయ్యాయి. మూడు బూతులలో కలిపి 3025 ఓట్లకు 2326 ఓట్లు పోలయ్యాయి మూడు బూతులలో కలిపి 76.89 ఓట్ల శాతం నమోదయిందని సెక్టార్ అధికారి ఎల్ వెంకటేశ్వరరావు తెలిపారు .చిట్యాల ఎస్ఐ డి సైదాబాబు ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు.



చిట్యాల టౌన్

పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ప్రముఖులు

చిట్యాల జెడ్పిహెచ్ఎస్ లో ఏర్పాటు చేసిన ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రాన్ని సోమవారం పలువురు నాయకులు పరిశీలించారు. నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించి స్థానిక నాయకులతో మాట్లాడి వెళ్లారు. అనంతరం రాష్ట్ర మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి, నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యలు పోలింగ్ కేంద్రానికి వచ్చి ఓటింగ్ సరళని తెలుసుకున్నారు. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కంచర్ల కృష్ణారెడ్డి పోలింగ్ కేంద్రం వద్ద ఓటు వేసేందుకు వచ్చిన పట్టభద్రుల ఓట్లను అభ్యర్థించారు. స్వతంత్ర ఎమ్మెల్సీ అభ్యర్థి అశోక్ పోలింగ్ కేంద్రం వద్దకు వచ్చి అధికారులను అడిగి తెలుసుకున్నారు. సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేశ్, కృష్ణ ఓటుహక్కును వినియోగించుకున్నారు.

కేతపల్లి : మండలంలో ఎమ్మెల్సీ పట్టభద్రుల స్థానానికి జరిగిన ఉప ఎన్నికల పోలింగ్ సోమవారం ప్రశాంతంగా ముగిసింది. మండలంలో మొత్తం 1456 ఓటర్లకు గాను 1054 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. రెండు పోలింగ్ కేంద్రాల్లో జరిగిన ఓటింగ్ 72 శాతం నమోదయిందని ఎంపీడీవో శ్రీనివాసరావు చెప్పారు. ఎస్సై శివతేజ ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు నిర్వహించారు.



అంతర్రాష్ట్ర దొంగల ముఠా అరెస్టు

- 67 మోటార్ సైకిళ్లు స్వాధీనం
- వివరాలు వెల్లడించిన ఎస్పీ చందనా దీప్తి

నవతెలంగాణ-నల్లగొండటౌన్

అంతర్రాష్ట్ర దొంగల ముఠాను అరెస్టు చేసి వారి వద్ద నుండి 90 లక్షల విలువైన 67 మోటార్ సైకిళ్ల ను స్వాధీనం చేసుకొని నిందితులను అదుపులోకి తీసుకొని రిమాండ్‌కు తరలించినట్లు ఎస్పీ చందనా దీప్తి తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రంలోని పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె వివరాలు వెల్లడించారు. కొంత కాలం నుండి రాష్ట్రంలోని నల్లగొండ, తిప్పర్తి, మిర్యాలగూడ, నార్కట్ పల్లి, నకిరేకల్, సూర్యాపేట, భువనగిరి, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని పిడుగురాళ్ల, దాచేపల్లి, చిలకలూరిపేట, యెడ్లపాడు, మంగళగిరి, గుంటూరు ప్రాంతాల్లో బుల్లెట్, పల్సర్ మోటార్ సైకిళ్ళు దొంగతనాలకు పాల్పడుతూ పోలీసులకు సవాలుగా మారారు. నిందితులు రెండు ముఠాలుగా ఏర్పడి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో పట్టణాలలో రద్దీ గా ఉన్న ప్రదేశాలలో , ఇంటి ముందు పార్కింగ్ చేసి ఉన్న బైక్ లను రెక్కి నిర్వహించి ఎవరికి అనుమానం రాకుండా ఎత్తుకెళ్తున్నారు. తుపాకుల వెంకటేష్ బైక్ హాండిల్ లాక్ లను విరగొట్టి బ్యాటరీ వైర్లను కలిపి బైక్ లను స్టార్ట్ చేసి దొంగలించుకొన్ని, బైక్ ల నెంబర్ మార్చి అదె రంగు అదే కంపెనీకి చెందిన మరొక బైక్ నెంబర్ అమర్చుతారు. దీనివల్ల పోలీసు వాహనాల తనిఖీలో దొరకకుండా జాగ్రత్త పడతారు. తెలంగాణలో దొంగలించిన బైక్‌లను ఆంధ్రప్రదేశ్‌లో, ఆంధ్రప్రదేశ్‌లో దొంగలించిన బైక్ లను తెలంగాణలో అమాయక ప్రజలను గుర్తించి వారికి మాయమాటలు చెప్పి తక్కువ ధర కు అమ్ముతున్నారు. మరో నిందితుడు గువ్వల శబరీష్ బైకులను దొంగలించే సమయం లో ఎవరైనా ఎదురు తిరిగితే వాళ్ళను డమ్మీ పిస్టల్ చూపించి భయ భ్రాంతులకుగురి చేసేవాడు. మరో ఇద్దరు నిందితులు అంకమ్మ రావు ,నిందితుడు శ్రీకాంత్ దొంగిలించి తెచ్చిన బైక్‌ల నెంబర్ ప్లేట్లను మార్చి రహస్య ప్రదేశాలలో దాచి బైక్ లను అమ్ముతుంటారు. ఈనెల 26న నల్గొండ పానగల్ బైపాస్ వద్ద వాహనాలను తనిఖీ చేస్తుండగా నిందితులు అనుమానాస్పదంగా కనిపించడంతో నల్గొండ టు టౌన్ పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద ఉన్న బైక్‌లు, మొబైల్ ఫోన్లు , డమ్మీ పిస్టల్‌ను స్వాధీనం చేసుకున్నారు. నిందితులను పట్టుకున్న డిఎస్పీకే శివరామిరెడ్డి, టూ టౌన్ సీఐ బి .డానియల్ కుమార్ , టూ టౌన్ ఎస్ఐ నాగరాజు ,హెడ్ కానిస్టేబుల్ విష్ణువర్ధన్, కానిస్టేబుల్స్ ఎల్ .బాలకోటి, డి .లింగస్వామి, మహేశ్‌లను ఎస్పీ అభినందించారు.

నకిలీ పత్తి విత్తనాల నిందితులు అరెస్టు

నవతెలంగాణ-మిర్యాలగూడ



మిర్యాలగూడలో నకిలీ పత్తి విత్తనాలు విక్రయిస్తున్న ముఠా నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు పంపినట్లు డీఎస్పీ రాజశేఖర్ రాజు తెలిపారు. పట్టణంలోని తన కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. ఈ నెల 25 న పట్టణం లోని ఈదులగూడ వద్ద పోలీసులు తనిఖీ చేస్తుండగా పోలీసులను గమనించిన నిందితులు పత్తి విత్తనాల సంచులను వదిలిపెట్టి వెళ్లిపోయారు. దీంతో అనుమానం వచ్చి సంబంధిత వ్యవసాయ అధికారులకు సమాచారం అందించారు. అధికారులు పరిశీలించి నకిలీ విత్తనాలు అని గుర్తించి ఫిర్యాదు చేశారు. దీంతో కేసు నమోదు చేసుకొని విచారణ చేయగా పట్టణం లోని రైల్వే స్టేషన్‌లో గండవల్లి శ్రీ రంగాను అదుపులోకి తీసుకొని విచారించారు. దీంతో నకిలీ విత్తనాలలో ఉన్న నిందితులు గుడుగుంట్ల వీర మాణిక్యం, కోటా సాంబశివరావు, ముంద్రు మల్లిఖార్జున్ లను వాడపల్లి చెక్ పోస్టు వద్ద అదుపులోకి తీసుకున్నారు. పట్టుబడిన నిందితులను సోమవారం అరెస్టు చేసి రిమాండ్ పంపినట్టు తెలిపారు. ఈ కేసులో మరో నిందితుడైన పెండ్యాల జగదీశ్వర రావు పరారీలో ఉన్నట్లు పేర్కొన్నారు .కేసును చేదించిన పట్టణ వన్ టౌన్ సి.ఐ సుధాకర్ ఎస్ ఐ రవికుమార్, కానిస్టేబుల్ లు హుస్సేన్ ,వెంకటేశ్వర్లు ,నాగరాజులకు ఎస్పీ చందన దీప్తి రివార్డు ప్రకటించినట్లు తెలిపారు.

వికలాంగురాలి ఓటు వేదన

- రూ. 300 ఆటో కిరాయి పెట్టి వచ్చా ఓటు వేయనివ్వరా....

నవతెలంగాణ-నకిరేకల్



మండలంలోని నోముల గ్రామం నుండి రూ.300 ఆటో కిరాయి పెట్టి ఓటు వేయడానికి నకిరేకల్ కు వచ్చా. కనీసం వికలాంగులకు కనీస వసతులైన వీల్ చైర్ ఏర్పాటు చేయకపోవడం శోచనీయమని నోముల గ్రామానికి చెందిన ఘర్షకోటి సైదమ్మ ఆవేదన వ్యక్తం చేసింది నకిరేకల్ పట్టణంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో ఎమ్మెల్సీ పట్టభద్రుల ఎన్నికల కోసం నాలుగు పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు 572 పోలింగ్ కేంద్రంలో సైదమ్మ ఓటు ఉంది ఆ ఓటు వేయాలంటే ఇతరుల సహాయం కానీ వీల్ చైర్ సహాయం కానీ అవసరం కానీ ఎటువంటి సహాయం లేకుండా ఆటో దిగి స్వయంగా పోలింగ్ కేంద్రం వరకు చేరుకుంది. అక్కడి నుండి కూడా లోపలికి తీసుకెళ్లేందుకు ఎవరు సహకరించకపోవడంతో ఆవేదన వ్యక్తం చేస్తూ ఓటు వేయాల్సిన బాధ్యత తనకుందన్న ఉద్దేశంతో ఓటు వేయడానికి వచ్చానని, అయినా అధికారులు తనని పట్టించుకోవడంలేదని పేర్కొన్నారు. వికలాంగురాలు ఉన్న ప్రదేశానికి విలేకరులు చేరుకోవడంతో అక్కడ ఉన్న అధికారులు ఒక్కింత అప్రమత్తమయ్యారే తప్ప ఆసరా కాలేకపోయారు. చివరకు ఆ వికలాంగు రాలే స్వయంగా పోలింగ్ కేంద్రంలోకి వెళ్లి ఓటు వేసి తిరిగి వచ్చింది.

కుక్కల దాడిలో 30 గొర్రెలు మృతి

నవతెలంగాణ-చిట్యాలటౌన్



కుక్కల దాడిలో 30గొర్రెలు మృతిచెందిన సంఘటన ఆదివారం రాత్రి చిట్యాల మండలంలోని వెలిమినేడు గ్రామంలో జరిగింది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆదివారం రాత్రి మండలంలోని వెలిమినేడు గ్రామానికి చెందిన ఈరటి మల్లేష్ గ్రామ శివారులోని తన వ్యవసాయ పొలం వద్ద ఉన్న దొడ్డిలో గొర్రెలను ఆయన బంధువుల ఇంటికి వెళ్లాడు. దొడ్డి వద్ద కాపాలగా ఎవరు లేరు. దీంతో కుక్కలు ఒక్కసారిగా గొర్రెల మందపై దాడి చేశాయి. ఈ దాడిలో సుమారుగా ముప్పయికి పైగా గొర్రెలు మృతి చెందగా, మరో పన్నెండు గొర్రెలకు తీవ్ర గాయాలయ్యాయి. సోమవారం దొడ్డి వద్దకు మల్లేష్ వెళ్లేప్పటికి గొర్రెలు మృతి చెంది ఉన్నాయి. బాధితుడు వెంటనే పశువైద్య అధికారులకు, రెవెన్యూ అధికారులకు సమాచారం అందించారు. మృతి చెందిన గోర్రెల విలువ సుమారుగా రెండు లక్షలకు పైగా ఉంటుందని బాధితుడు పేర్కొన్నాడు.

బీసీ రిజర్వేషన్లు తగ్గించడం పై రౌండ్ టేబుల్ సమావేశం

నవతెలంగాణ-నకిరేకల్

స్థానిక సంస్థల ఎన్నికల్లో గతంలో పొందుపరిచిన బీసీ రిజర్వేషన్ల కంటే 10 శాతం తగ్గిస్తున్నట్టుగా ఇటీవల రాష్ట్ర ఎన్నికల కమిషన్ ప్రకటించిందని, ఇటువంటి దుశ్చర్యలకు పాల్పడవద్దని బీఎల్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ నూనె వెంకటస్వామి హెచ్చరించారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కులగణన తెలంగాణ రాష్ట్రంలో ఏర్పాటు చేస్తామని తెలిపిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేసిన తర్వాతే జనాభా దామాషా ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లను ఏర్పాటు చేయాలన్నారు. ఆకుకు అందని, పోకకు పొందని గణాంకాలతో ఎన్నికల కమిషన్ బీసీ రిజర్వేషన్లను తగ్గిస్తే సహించేది లేదని, అందుకే తాము మే 30న హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో వివిధ రాజకీయ పార్టీలు, సంఘాలు, వేదికల నాయకులందరితో రౌండ్ టేబుల్ సమావేశం ద్వారా సమాయత్తం చేయనున్నామని చెప్పారు.

సైదులు కుటుంబానికి రూ.10 లక్షల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున

నవతెలంగాణ-నల్లగొండటౌన్



పానగల్ ఉదయ సముద్రం చెరువులో చేపలు పట్టేందుకు వెళ్లి చెరువులోపడి మృతిచెందిన నల్లగొండ మండలం చందనపల్లి గ్రామానికి చెందిన సైదులు కుటుంబానికి రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున డిమాండ్ చేశారు. సోమవారం ఉదయం నుండి చెరువులో గల్లంతైన సైదులు మృతదేహాన్ని ఫైర్ సేఫ్టీ, రెస్క్యు టీం తీవ్రంగా గాలించి వెలికి తీసేంద న్నారు. పోస్ట్ మార్టం చేసిన అనంతరం నల్లగొండ ప్రభుత్వ దావకాణ వద్ద సైదులు మృతదేహానికి అఖిలపక్ష నాయకులు శ్రద్ధాంజలి ఘటించారు. తరచుగా పానగల్ చెరువులో ప్రమాదాలకు గురై ఇప్పటివరకు చందనపల్లి గ్రామానికి చెందిన ఆరుగురు మృతి చెందారన్నారు. తీవ్రమైన గాలి వాన బీభత్సాన్ని సృష్టించిందని అందులో సైదులు మరణం ఒకటని తెలిపారు. చందనపల్లి గ్రామంలో ఇండ్లు కూలిపోయాయని కరెంటు స్తంభాలు విరిగిపోయాయని చెట్లు అల్లతోటలు విరిగిపోయాయని తెలిపారు. ప్రభుత్వం వ్యవసాయ అధికారులు నష్టాన్ని అంచనా వేసి ఆదుకోవాలని కోరారు. నివాళులర్పించిన వారిలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు ప్రభావతి, కాంగ్రెస్ నాయకులు పెద్ది గోవర్ధన్, బీఆర్ఎస్ నాయకులు పెద్ది వెంకటయ్య, రూపని లింగయ్య, ఉప్పుల జానీ, అలకుంట్ల వెంకన్న, కొడదల మనీ, రూపని ఎల్లయ్య, ఓర్సు నాగయ్య, భూపతి యాదయ్య ఉన్నారు.

నేడు విద్యుత్‌కు అంతరాయం

నవతెలంగాణ-శాలిగౌరారం

నేడు మండలంలో ఉన్న 132 కేవీ సబ్‌స్టేషన్‌లో మరమ్మతులు చేస్తున్నందున మంగళవారం ఉదయం 10గంటల నుండి 12 గంటల వరకు ,3 గంటల నుండి 5గంటల వరకు అన్ని గ్రామాల్లోనూ విద్యుత్‌కు అంతరాయం కలుగుతుందని ట్రాన్స్‌కో సహాయక అధికారి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ అంతరాయానికి వినియోగ దారులు సహకరించాలని కోరారు.

గల్లంతైన వ్యక్తి మృతదేహం లభ్యం

నవతెలంగాణ -నల్లగొండ టౌన్



నల్లగొండ మండలం చందనపల్లి గ్రామానికి చెందిన సైదులు ఆదివారం సాయంత్రం పానగల్ ఉదయ సముద్రం చెరువులో చేపలు పట్టేందుకు వెళ్లి ఈదురు గాలులు తీవ్రంగా వీయడంతో చెరువులో గల్లంతయ్యాడు. గల్లంతైన సైదులు మృతదేహన్ని సోమవారం ఉదయం ఫైర్ సేఫ్టీ, రెస్క్యు టీం తీవ్రంగా గాలించి వెలికి తీశారు. మృతునికి ఇద్దరు కుమార్తెలు, కుమారుడు భార్య ఉన్నారు. దీంతో చందనపల్లిలో విషాదఛాయలు అలుముకున్నాయి.

బాలు నాయక్‌కు మంత్రి పదవి ఇస్తే నియోజకవర్గం సస్యశ్యామలం

నవతెలంగాణ-చింతపల్లి

దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్‌కు గిరిజన మంత్రి ఇచ్చినట్లయితే దేవరకొండ నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేస్తారని కాంగ్రెస్ నాయకులు గండు వెంకటయ్య గౌడ్ అన్నారు. సోమవారం మండలంలోని ఎం.మల్లేపల్లి గ్రామంలో గ్రాడ్యుయేట్ ఓటర్లతో వారు మాట్లాడారు. గ్రాడ్యుయేట్ ఓటర్ల ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. బాలు నాయక్ ఆధ్వర్యంలో ఎంపీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి, ఎమ్మెల్సీ అభ్యర్థి తీర్మానం మల్లన్న తప్పకుండా విజయం సాధిస్తారని వారన్నారు. ఈ కార్యక్రమంలో కొప్పుల యాదయ్య గౌడ్, బోయపల్లి పర్వతాల గౌడ్, బాడిగ రవి గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన మాజీ మంత్రి



నవతెలంగాణ కోదాడరూరల్

కోదాడ డివిజన్ కేంద్రంలో జరుగుతున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రాలను మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్‌తో కలిసి పలు పోలింగ్ కేంద్రాలను సోమవారం సందర్శించారు. పట్టభద్రులు, కార్యకర్తలతో మాట్లాడి ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకునేలా ఓటింగ్ శాతం పెరిగేలా చూడాలన్నారు. ఓటింగ్ సరళిని స్థానిక పార్టీ నాయకులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వారి వెంట టిఆర్ఎస్ పార్టీ మాజీ పట్టణ అధ్యక్షులు కుక్కడపు.బాబు, రామినేని శ్రీనివాసరావు, సాదిక్, అబ్బు, నరేష్, చలిగంటి వెంకట్, గడియారం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జన్మదిన వేడుకలో ప్రముఖులు

నవ తెలంగాణ-సూర్యాపేట



సాయి కృష్ణ హోటల్ అధినేత, ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపారవేత్త మట్టపల్లి వెంకన్న మంగమ్మల మనవరాలు, అక్షయ్ గాయత్రీల కూతురు పుట్టినరోజు వేడుకలు సోమవారం జిల్లా కేంద్రంలోని జేకే రెసిడెన్సీలో అంగరంగ వైభవంగా జరిగాయి. ఉదయం 10:30 గంటలకు ప్రారంభమైన పుట్టినరోజు వేడుక కార్యక్రమానికి ప్రముఖులు ఏసీపీ మధుసూదన్ రావు, డీఎస్పీ శ్రీనివాస్ లతోపాటు బంధువులు, మిత్రులు, అధికారులు, రాజకీయ ప్రముఖులు, పట్టణ ప్రముఖులు హాజరై చిన్నారి మహిమకు పుట్టినరోజు శుభాకాంక్షలు ఆశీస్సులు అందజేశారు.

వెంకట్ రెడ్డి ఆశయ సాధనకు కృషి చేయాలి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి

నవతెలంగాణ-సూర్యాపేట

సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు పులిచింతల వెంకట్ రెడ్డి ఆశయ సాధనకు కృషి చేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి పిలుపునిచ్చారు. వెంకటరెడ్డి ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆదివారం రాత్రి స్థానిక పార్టీ జిల్లా కార్యాలయంలో జరిగిన వర్ధంతి కార్యక్రమంలో చిత్రపటానికి పూలమాలవేసి జోహార్లు అర్పించిన అనంతరం ఆమె మాట్లాడారు. హుజూర్‌నగర్ ప్రాంతంలో పార్టీ ఉద్యమాన్ని నిర్మించడంలో, కాపాడటంలో వెంకటరెడ్డి పాత్ర మరువలేనిదని కొనియాడారు. పార్టీపై అనేక దాడులు దౌర్జన్యాలు నిర్బంధాలు వచ్చిన పార్టీని కంటికి రెప్పలా కాపాడారని తెలిపారు. హుజూర్నగర్ ప్రాంతంలో అనేకమంది అమరవీరులు హత్యగావించబడ్డా



బెదరకుండా వారి ఆశయ సాధన కోసం అనేక పోరాటాలు నిర్వహించారని పేర్కొన్నారు. పార్టీ జిల్లా కమిటి సభ్యుడిగా ఆ ప్రాంతంలో పార్టీ సభలు, సమావేశాలు జరిగిన సందర్భంలో వెంకటరెడ్డి కీలకంగా పని చేశారని అన్నారు. రైతు సంఘం నాయకుడిగా రైతుల సమస్యలపై పోరాటాలు నిర్వహించి వారికి అండదండలుగా నిలిచాడని పేర్కొన్నారు. వెంకటరెడ్డి ఆశయ సాధన కోసం పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమాలు ఉధృతం చేయాలని అప్పుడే వెంకట్ రెడ్డికి నిజమైన నివాళు లర్పించిన వారమవుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, కొలిశెట్టి యాదగిరిరావు, కోట గోపి, జిల్లా కమిటీ సభ్యులు చిన్నపంగి నరసయ్య, జె నరసింహారావు, వీరబోయిన రవి నాయకులు ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కును విధిగా వినియోగించుకోవాలి

- ఓటేసిన జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్

నవతెలంగాణ-సూర్యాపేట



ఓటు అమూల్యమైనదని, పట్టభద్రుల తమ ఓటు హక్కును విధిగా వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ అన్నారు. సోమవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టభద్రుల ఉప ఎన్నిక పోలింగ్ ప్రశాంత వాతావరణంలో జరుగుతుందని తెలిపారు. తదుపరి కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన వెబ్ కాస్టింగ్ కేంద్రాన్ని జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డేతో కలసి జిల్లాలో జరుగుతున్న పోలింగ్ సరళిని పరిశీలించారు. పట్టభద్రులు విధిగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జెడ్పీసీఈఓ అప్పారావు, పిడి మధుసూదన్ రాజు, డిపిఓ సురేష్ కుమార్, ఏఓ సుదర్శన్ రెడ్డి, ఎన్నికల విభాగం శ్రీనివాస రాజు, తహశీల్దార్ శ్యామ్ సుందర్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లాలో 73.15 శాతం పోలింగ్

- ప్రశాంత వాతావరణంలో పోలింగ్ నిర్వహణ
- అన్ని కేంద్రాల్లో పటిష్ఠ భద్రత
- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్. వెంకట్రావ్



నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

జిల్లాలో శాసన మండలి పట్టభద్రుల ఎన్నికల పారదర్శకంగా చేపట్టామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ కంట్రోల్ రూమ్‌లో నిర్వహించిన వీడియో మానేటరింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని డివిజన్లలో ఎన్నికల నిర్వహణలో భాగంగా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవడం జరిగిందని అన్నారు. జిల్లాలో ఏర్పాటు చేసిన 71 కేంద్రాల్లో ప్రశాంతంగా ఓటింగ్ జరిగిందని అన్నారు. జిల్లాలో జరిగిన ఓట్ల వివరాలు మొదటి రౌండ్‌లో పురుష ఓట్లు 4258, మహిళ ఓట్లు 1570 పోల్ కాగా 11.32 శాతం నమోదు, రెండో రౌండ్‌లో పురుష ఓట్లు 10813, మహిళ ఓట్లు 5290 పోల్ కాగా 31.27 శాతం నమోదు, మూడో రౌండ్‌లో పురుష ఓట్లు 17,968, మహిళల ఓట్లు 9,220 పోల్ కాగా 52.80 శాతం నమోదు, 4వ రౌండ్‌లో పురుష ఓట్లు 24142, మహిళ ఓట్లు 12,225 పోల్ కాగా 70.62 శాతం నమోదు, అలాగే జిల్లాలో పురుషుల ఓట్లు 25,447, మహిళల ఓట్లు 12,222 మొత్తం 37,669 పోల్ కాగా 73.15 శాతం ఓటింగ్ నమోదు అయ్యిందని కలెక్టర్ పేర్కొన్నారు. పోలింగ్ తదుపరి ఆయా నియోజక వర్గాల పరిధిలోని గల పోలింగ్ కేంద్రాల నుండి పోలింగ్ బాక్సులను సంబంధిత ఏఆర్ఓల ఆధ్వర్యంలో సెక్టార్ అధికారులు సమక్షంలో పటిష్ఠ భద్రత నడుమ 16 రూట్ల వాహనాల ద్వారా కలెక్టరేట్ లోని ఏర్పాటు చేసిన రిసెప్షన్ కేంద్రానికి తరలించి తదుపరి నల్గొండలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్స్‌లలో పోలింగ్ బాక్సులను భద్ర పర్చడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో పట్టభద్రుల ఎన్నికల విధులు నిర్వహించిన సిబ్బందికి కలెక్టర్ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదనవు కలెక్టర్ సి.హెచ్. ప్రియాంక, అదనపు యస్.పి నాగేశ్వర రావు, ఆర్.డి.ఓ వేణుమాధవ్, తహశీల్దార్లు, సెక్టార్ అధికారులు, ఎన్నికల పర్యవేక్షకులు శ్రీనివాస రాజు, తదితరులు పాల్గొన్నారు.



పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-తిరుమలగిరి

వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక పోలింగ్ ఉదయం 8 గంటలకు ప్రారంభమై సాయంత్రం 4 గంటల వరకు ప్రశాంతంగా కొనసాగింది. ఈ మేరకు తిరుమలగిరి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బూత్ నెంబర్ 449 గల పోలింగ్ కేంద్రాన్ని ఎమ్మెల్యే మందుల సామేలు పరిశీలించారు. పోలింగ్ సజావుగా జరిపించాలని అధికారులకు సూచించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు అనేది ఆయుధం అని, పట్టభద్రులందరూ చైతన్యవంతులని, ఆలోచించి విధిగా ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎల్సోజు నరేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావత్ జిమ్మిలాల్, జిల్లా నాయకులు సుంకరి జనార్ధన్, మీడియా ఇన్చార్జి కందుకూరి లక్ష్మయ్య, ఎన్ఎస్యుఐ జిల్లా అధ్యక్షులు కందుకూరి అంబేద్కర్, పట్టణ అధ్యక్షులు పేరాల వీరేష్, నాయకులు శాగంటి రాములు, సతీష్ గౌడ్ గిలకత్తుల రాము గౌడ్, రాపాక సోమేశ్, పత్తేపురం సుధాకర్, దాచేపల్లి వెంకన్న, హీరూ నాయక్, దుండగుల యాదగిరి తదితర కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



ప్రజాస్వామ్యంలో ఓటే ఆయుధం

- మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్

నవతెలంగాణ-తిరుమలగిరి

ప్రజాస్వామ్యంలో ఓటే ఆయుధమని మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ అన్నారు. సోమవారం జరిగిన వరంగల్, నల్గొండ, ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల సందర్భంగా తిరుమలగిరి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ సతీమణి గాదరి కమలతో పాటూ బీఆర్ఎస్ నాయకులు వారి ఓట్లను వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా గాదరి కిషోర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో పట్టభద్రులు వారి విలువైన ఓటును సకాలంలో వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వారి వెంట మండల పార్టీ అధ్యక్షులు సంకేపల్లి రఘునందన్ రెడ్డి వారి సతీమణి, మాజీ మార్కెట్ చైర్మన్ కొమ్మినేని స్రవంతి సతీష్ కుమార్, నాయకులు దూపటి రవీందర్, కల్లెట్లపల్లి శోభన్ బాబు, మాజీ గ్రంథాలయ చైర్మన్ మోడెపు సురేందర్, తెడ్డు భాస్కర్, నాని, త్రిశూల్, ఆనగందుల మల్లేష్, తదితర బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-తుంగతుర్తి



ప్రతి ఒక్కరూ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని జెడ్పీ చైర్‌పర్సన్ దంపతులు గుజ్జ దీపిక యుగంధర్ రావులు సూచించారు. సోమవారం జరిగిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో తమ ఓటు హక్కును వినియోగించుకుని మాట్లాడారు. ఓటేసిన వారిలో ఏఐసీసీ సభ్యులు రామ్‌రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, ఉమ్మడి నల్గొండ జిల్లా డీసీసీబీ డీసీఎంఎస్ డైరెక్టర్ గుడిపాటి సైదులు దంపతులు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాస్వామ్య దేశంలో ఓటు ఎంతో కీలకమైనదని, దేశ పురోగతికి, సమాజ చైతన్యానికి, నిర్మలమైన వాతావరణానికి సరైన నాయకుడు ఎంతో అవసరం అన్నారు. ప్రజాస్వామ్య రక్షణలో యువత ముందుకు రావాలని ఎవరి ప్రలోభాలకులోను కాకుండా స్వేచ్ఛాయుతంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని పవిత్రమైన ఓటును కరెన్సీకి ముడి పెట్టవద్దని అన్నారు. ప్రతి ఒక్కరూ తమ నిర్లక్ష్యాన్ని వీడి పోలింగ్ రోజు ఓటు వేయాలన్నారు.

ఓటు హక్కు భారం కాదు.. బాధ్యత: ఎంపీపీ గుండగాని కవిత రాములు గౌడ్



భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కు భారం కాదని, అది మన అందరి బాధ్యత అని, అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని తుంగతుర్తి ఎంపీపీ గుండగాని కవిత రాములు గౌడ్ అన్నారు. సోమవారం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల సందర్భంగా తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకుని మాట్లాడారు. ఈ మేరకు ఓటు వజ్రాయుధమని, దేశ భవిష్యత్తు మనం వేసే ఓటు మీదే ఆధారపడి ఉంటుందని అన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణలో యువత ముందుకు రావాలని ఎలాంటి ప్రలోభాలకు లోను కాకుండా స్వేచ్ఛాయుతంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని పవిత్రమైన ఓటును కరెన్సీ కి మద్యానికి ముడి పెట్టవద్దని అన్నారు. ప్రతి ఒక్క ఓటర్ నిర్లక్ష్యాన్ని వీడి సామాజిక బాధ్యతగా ఓటు వేయాలని సూచించారు.

'మొదటి సారి ఓటేయడం ఆనందంగా ఉంది'



నవతెలంగాణ-కోదాడరూరల్

పట్టణంలో సోమవారం జరిగిన ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో ఓటు హక్కును మొదటిసారి వినియోగించుకున్న యువత తమ ఆనందాన్ని వ్యక్తపరిచారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వేసేందుకు దూర ప్రాంతాల నుండి కూడా యువత భారీ సంఖ్యలో హాజరయ్యారు. సోమవారం పట్టణంలోని బాలురు ఉన్నత పాఠశాలలో మండలం కూచిపూడి గ్రామానికి చెందిన శెట్టి వరుణ్ కుమార్ నాయుడు ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగాలో ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా యువకుడు మాట్లాడుతూ.. మొదటిసారిగా డాక్టర్ అంబేద్కర్ కల్పించిన ఓటు హక్కును నిష్పక్షపాతంగా, ప్రలోభాలకు గురి కాకుండా బంగారు వ్యవస్థను రూపొందించుకోగలమని అర్హులైన పట్టబద్రులు తప్పనిసరిగా ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.

ప్రశాంతంగా ఎమ్మెల్సీ పోలింగ్

నవతెలంగాణ-ఆత్మకూరు ఎస్



పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా చివరి ఘట్టం సోమవారం పోలింగ్ మండలంలో ప్రశాంతంగా జరిగింది. మండలంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా అధికారులు చర్యలు తీసుకున్నారు. ఆత్మకూరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో పోలింగ్ బూతుల ఏర్పాటు చేసి ఓటర్లకు తగిన సౌకర్యాలను కల్పించారు. మండల కేంద్రంలో మొత్తం 2 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఉదయం 8 గంటలకు ప్రారంభం అయి సాయంత్రం 4గంటలకు ముగిసింది. పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరి పట్ట భద్రులు ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఆత్మకూర్ ఎస్ 73.14శాతం పోలింగ్ నమోదైంది. మొత్తం ఓట్లు 2023 కాగా పోలైన ఓట్లు1487 పోలింగ్ కేంద్రం నెంబర్ 435 మొత్తం ఓట్లు 1050 పోలైన ఓట్లు766, 436 పోలింగ్ కేంద్ర నెంబర్ మొత్తం ఓట్లు1023, పోలైన ఓట్లు 721 మధ్యాహ్నం మూడు గంటల వరకు మండలంలో దాదాపు ఎక్కువ శాతం ఓటింగ్ అయింది.జడ్పి వైస్ చైర్మన్ గోపగాని వెంకట నారాయణ గౌడ్ తన ఓటు హక్కును మండల కేంద్రంలో వినియోగించుకున్నారు.

ప్రశాంతంగా ముగిసిన ఎన్నికలు

నవతెలంగాణ అర్వపల్లి



వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల ఎన్నికలు మండలంలో ప్రశాంతంగా ముగిశాయి. మండల వ్యాప్తంగా 1,302 మంది పట్టాభద్రులున్నారు. ఈ ఎన్నికల్లో 645 మంది పురుషులు 267 తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మొత్తం 917 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని మండల తహసీల్దార్ జై శ్రీనివాస్ తెలియజేశారు. మండల కేంద్రంలో జెడ్పీటీసీ దావుల వీర ప్రసాద్ యాదవ్ మాజీ ఎంపీపీ మనిషా ఓటు హక్కును వినియోగించుకున్నారు.

నేరేడుచర్లలో 74.4 శాతం పోలింగ్

నవతెలంగాణ నేరేడుచర్ల

నల్లగొండ ఖమ్మం వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. నేరేడుచర్ల మండల మరియు పట్టణ కేంద్రంలో మొత్తం కలిపి 2,290 పట్టభద్రుల ఓటర్లు ఉండగా సోమవారం జరిగిన ఉప ఎన్నికల్లో 1127 మంది పురుషులు, 585 మంది మహిళా పట్టభద్రులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అనగా 74.4 శాతం ఓటింగ్ నమోదైనట్టు సెక్టార్ ఆఫీసర్ శ్రీదేవి తెలిపారు.

మునగాలలో 74.80శాతం పోలింగ్

నవతెలంగాణ-మునగాల



మండలంలో సోమవారం జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిసి నట్లు తాహశీల్దారు వలిగొండ ఆంజనేయులు తెలిపారు.ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో 74.80 శాతం పోలింగ్ నమోద యినట్లు చెప్పారు.మండలంలో మొత్తం పట్టభ ద్రులు 2028 కాగా 1517 మంది ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు.ఇందులో 1402 పురు షులకు గాను1073 మంది ఓటు విని యోగించుకున్నారు. మహిళలు 626 కాగా 444 మంది ఓట్లు వేశారు. ఎన్నికల్లో ఏలాంటి ఘర్షణల కు తావు లేకుం డా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.ఓటింగ్ సరళి ని కోదాడ ఆ ర్డిఓ సూర్యనారాయణ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రమేష్ దీ న్ దయాల్,ఆర్ ఐలు రాధారెడ్డి, రామా రావు, ఎస్ఐ వెంకన్న గౌడ్,ఎఎస్ఐ శ్రీని వాసరెడ్డి,అంగన్వాడి టీచర్ సంధ్యారాణి, ఆశావర్కర్ అనిత పాల్గొన్నారు.

చిలుకూరులో 73.49 శాతం పోలింగ్



నవతెలంగాణ-చిలుకూరు

ఎమ్మెల్సీ ఎన్నికలలో భాగంగా మండల వ్యాప్తంగా జరిగిన పోలింగ్లో 73. 49 శాతం నమోదైనట్లు మండల తాసిల్దార్ ధ్రువ కుమార్ సోమవారం తెలిపిన వివరాల ప్రకారం మండల వ్యాప్తంగా పట్టభద్రులు 2307 ఓటర్లు ఉండగా ఉదయం 8 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు జరిగిన పోలింగ్ లో 1622 మంది పట్టభద్రులు ఓటు హక్కు వినియోగించుకున్నట్లు ఆయన తెలిపారు. మండల కేంద్రంలో నాలుగు బూతులలో జరిగిన పోలింగ్ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా ప్రశాంతమైన వాతావరణంలో అన్ని వసతుల సహకారంతో పోలింగ్ కొనసాగినట్లు తెలియజేశారు.

ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతం

నవతెలంగాణ-మద్దిరాల

ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా జరిగిందని తహశీల్దార్ అమీన్ సింగ్ తెలిపారు. మొత్తం ఓటర్లు 1093 ఉండగా 785 ఓటర్లు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు.అని డెబ్బై రెండు శాతం నమోదు అయినట్లు తెలిపారు.

ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి నిదర్శనం

- మాజీమంత్రి జగదీశ్ రెడ్డి



నవతెలంగాణ-సూర్యాపేట

ఓటు హక్కు వినియోగించుకోవడమనేది ప్రజాస్వామ్యానికి నిదర్శనం అని, ఓటు వేయకపోవడం మనల్ని మనము మోసం చేసుకోవడమే అని మాజీ మంత్రి, సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు. వరంగల్, నల్గొండ, ఖమ్మం గ్రాడ్యుయేట్ ఉపఎన్నికల పోలింగ్ సందర్భంగా సోమవారం స్థానిక జూనియర్ కళాశాలలో జగదీష్ రెడ్డి తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ ప్రారంభ సమయం 8 గంటలకే 457వ బూత్ వద్దకు చేరుకున్న ఆయన బూత్‌లో 673 మంది ఓటర్లు ఉండగా మొదటి ఓటు వేసి యువతకు ఆదర్శప్రాయంగా నిలిచారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ మన సమస్యలను ప్రతిభింబిస్తూ సమాజానికి ఉపయోగపడే వ్యక్తులను ఎన్నుకోవాలని కోరారు. పట్టభద్రులు విధిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.

ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికలు

నవతెలంగాణ-తుంగతుర్తి

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలు తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో సోమవారం ప్రశాంతంగా కొనసాగినట్లు తుంగతుర్తి తహసీల్దార్ రమణారెడ్డి తెలిపారు. ఈ ఎన్నికకు పోలింగ్ ఉదయం 8 గంటలకే ప్రారంభమై సాయంత్రం 4 గంటల వరకు కొనసాగినట్లు తెలిపారు. పట్టభద్రులు విధిగా పోలింగ్ కేంద్రాలకు చేరుకొని తమ ఓటు హక్కును బాధ్యతగా వినియోగించుకున్నారని, ఓటర్లలో చైతన్యం పెరిగిందని తెలిపారు. తుంగతుర్తి క్లస్టర్ పరిధిలోని జాజిరెడ్డిగూడెం మండలంలో 1302 మంది ఓటర్లకు గాను 914 మంది ఓటర్లు ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారని పోలింగ్ శాతం 70.20, నాగారం మండలంలో 1,088 మంది ఓటర్లకు గాను 805 మంది ఓటర్లు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారని పోలింగ్ శాతం 73.99, తుంగతుర్తి మండల కేంద్రంలో రెండు పోలింగ్ కేంద్రాలలో 450వ పోలింగ్ కేంద్రంలో 760 మంది ఓటర్లకు గాను 563 మంది, 451వ పోలింగ్ కేంద్రంలో 759 మంది ఓటర్లకు గాను 577 మంది ఓటర్లు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు. నియోజకవర్గ కేంద్రంలో మొత్తం 1,519 మంది ఓటర్లకు గాను



1,140 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవడం జరిగిందని తెలిపారు. పోలింగ్ 75శాతమని తెలిపారు. తిరుమలగిరి మండలంలో 1692 మంది ఓటర్లకు గాను 1256 మంది తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారని పోలింగ్‌శాతం 74.23గా తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా తుంగతుర్తి సీఐ శీను నాయక్, ఎస్ఐ ఏడుకొండలు పటిష్ఠ బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ ఇన్స్పెక్టర్లు రవీందర్ రెడ్డి, మహమూద్ అలీ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్య పరిరక్షణకు ఓటుహక్కును వినియోగించుకోవాలి

- సీపీఐ(ఎం) కౌన్సిలర్ కొదమగుండ్ల సరిత

నవతెలంగాణ-నేరేడుచర్ల

ప్రజాస్వామ్య పరిరక్షణకు, దేశ లౌకిక తత్వాన్ని, సార్వభౌమత్వాన్ని కాపాడటానికి ప్రతి ఒక్క పట్టభద్రులు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని నేరేడుచర్ల మున్సిపల్ 8వ వార్డు సీపీఐ(ఎం) కౌన్సిలర్ కొదమగుండ్ల సరిత, సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి కొదమగుండ్లనగేష్‌లు అన్నారు. సోమవారం జరిగిన ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో భాగంగా నేరేడుచర్ల పట్టణ కేంద్రంలో తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రశ్నించే అభ్యర్థి ప్రజా గొంతుకులకు ఓట్లు వేసినట్లయితే, చట్టసభలో నిరుద్యోగుల సమస్యలపై, విద్యారంగ పరిరక్షణకై ప్రజాస్వామ్య పరిరక్షణకై, ప్రజా సమస్యల పరిష్కారం



కొరకై పోరాడుతారన్నారు. ఓటర్లు ప్రలోభాలకు లోను కాకుండా ప్రజలహక్కుల కోసం పోరాడే వ్యక్తికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి ప్రజాస్వామ్యాన్ని లౌకికతత్వాన్ని కాపాడాలని వారు కోరారు.

హుజూర్‌నగర్ డివిజన్‌లో 73.99 శాతం పోలింగ్



నవతెలంగాణ-హుజూర్‌నగర్

హుజూర్‌నగర్ డివిజన్లో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్లు ప్రశాంతంగా ముగిసాయి మొత్తం ఏడు మండలాల పరిధిలో 18 పోలింగ్ స్టేషన్లో అధికారులు ఏర్పాటు చేశారు. మొత్తం డివిజన్ పరిధిలో 13వేల 160 మంది ఓటర్లు ఉండగా 9737 మంది పట్టభద్రులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు 73.99 శాతం పోలింగ్ నమోదయింది. హుజూర్‌నగర్‌లోని వివిఎం హైస్కూల్లో ఓటింగ్ సరళి విధానాన్ని మాజీ మంత్రి జగదీష్ రెడ్డి అడిగి తెలుసుకున్నారు. ఎస్ఎస్పి క్యాంపు పాఠశాలలో ఐఎన్టీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎరగని నాగన్న గౌడ్ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

కొండపై భక్తులకు కల్పిస్తున్న సౌకర్యాల పరిశీలన

నవతెలంగాణ-యాదగిరిగుట్ట



యాదాద్రి కొండపై భక్తులకు కల్పిస్తున్న సౌకర్యాలను ఆ దేవస్థానం ఈఓ ఎం.భాస్కర్ రావు సోమవారం పరిశీలించారు. భక్తులకు ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని అధికారులను, భక్తులను అడిగి తెలుసు కున్నారు. అనంతరం మాట్లా డుతూ భక్తులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని దేవస్థానం అధికారులను ఆదేశించారు. భక్తుల సౌకర్యమే దేవస్థానం విధిగా ఉండా లని, వారికి అసౌకర్యం కలిగితే ఉపేక్షిం చమని హెచ్చరించారు.ఆయన వెంట దేవస్థానం అధికారులు, ఇంజనీరింగ్ అధికారులు ఉన్నారు.

అమెరికాలో యాదగిరిగుట్ట యువతి మృతి

నవతెలంగాణ-యాదగిరిగుట్ట

విద్య కోసం అమెరికా వెళ్ళిన యాదగిరిగుట్ట యువతి మృతి చెందిన ఘటన ఆదివారం రాత్రి చోటుచేసుకుంది. తల్లిదండ్రుల వివరాల ప్రకారం.. పట్టణ పరిధిలోని యాదగిరిపల్లికి చెందిన సౌమ్య (24)రెండేండ్ల కింద చదువు నిమిత్తం అమెరికాకు వెళ్లింది.ఆదివారం రాత్రి కూరగాయల కొనుగోలుకు బయటకు వెళ్లగా వెనుక నుండి కారు ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందింది.సౌమ్య మృతితో తల్లిదండ్రులు కోటేష్,బాలమణి దిగ్భ్రాంతికి గురయ్యారు. పట్టణంలో విషాదఛాయలు అలముకున్నాయి. తమకు ప్రభుత్వం న్యాయం చేయాలని మృతురాలి తండ్రి వేడుకున్నారు.



ప్రశాంతంగా ఎమ్మెల్సీ ఎన్నికలు

నవతెలంగాణ-భువనగిరి

వరంగల్,ఖమ్మం, నల్లగొండ పట్టభద్రుల ఎన్నికలు యాదాద్రి భువనగిరి జిల్లాలో ప్రశాంతంగా కొనసాగాయి. సోమవారం ఉదయం 8 గంటలకు ప్రారంభమైన పోలింగ్ సరళి మందకొడిగా సాగింది. పోలింగ్ మెల్లమెల్లగా పుంజుకుంది. ఉదయం 10 గంటల వరకు 11.26 శాతం పోలింగ్ నమోదైంది.మధ్యాహ్నం 12 గంటల వరకు 27.71 శాతం పోలింగ్ జరిగింది.



యాదగిరిగుట్టలో...

మధ్యాహ్నం 2 గంటలకు వరకు 47.92 శాతం ఓటర్లు తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు.సాయంత్రం 4 గంటల వరకు 67.45 శాతం పోలింగ్ నమోదైంది.దూర ప్రాంతాల నుండి పట్టభద్రులు తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి పెద్దసంఖ్యలో తమ ప్రాంతాలకు చేరుకొని ఓటేశారు.పట్టభద్రులకు శాసనసభ ఎన్నికల మాదిరిగా డబ్బులు పంచినట్టు సమాచారం. కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న పోలింగ్‌కేంద్రానికి వచ్చి ఓటింగ్ సరళిని తెలుసుకున్నారు.

ఓటు హక్కు వినియోగించుకున్న ప్రముఖులు

వరంగల్,ఖమ్మం,నల్లగొండ పట్టభద్రుల ఎన్నికల సందర్భంగా ప్రముఖులు ఓటుహక్కును వినియోగించుకున్నారు. ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య యాదగిరిగుట్ట మండలకేంద్రంలో ఓటు వేశారు.భువనగిరి ఎమ్మెల్యే



ఆలేరులో...

అనిల్‌కుమార్‌రెడ్డి వలిగొండ మండలకేంద్రంలో తన ఓటుహక్కును వినియోగించుకున్నారు.కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న తుర్కపల్లి మండల కేంద్రంలోని పోలింగ్‌స్టేషన్‌లో తన ఓటుహక్కును వినియోగించుకున్నారు.భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి ఆత్మకూరు మండలకేంద్రంలో ఓటు వేశారు.రామన్నపేట పోలింగ్‌స్టేషన్‌లో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటుహక్కును సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్ తన ఇద్దరు కుమారులతో కలిసి వినియోగించుకున్నారు.

అడ్డగూడూర్: మండల కేంద్రంలో గల జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో



భూదాన్‌పోచంపల్లిలో...

జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కును పట్టభద్రులతో పాటు బీఆర్ఎస్ మండల అధ్యక్షులు కొమ్మిడి ప్రభాకర్‌రెడ్డి,సింగిల్‌విండో మాజీ చైర్మెన్ పొన్నాల వెంకటేశ్వర్లు, మోత్కూరు మార్కెట్ మాజీ చైర్మెన్ చిప్పలపల్లిమహేందర్‌నాథ్, బీఆర్ఎస్ జిల్లా నాయకులు శ్రీరాముల అయోధ్య,బీఆర్ఎస్ మండల యువనాయకులు పరమేష్ గూడెపు, బాలెంల బాబుమహాజన్, చిప్పలపల్లి యాదగిరి, కుకునూరు వెంకట్‌రెడ్డి, నాగులపెల్లి దేవగిరి, మేకలజగన్, బీఆర్ఎస్వీ మండల అధ్యక్షులు పయ్యావుల రమేష్, బీఆర్ఎస్ మండల నాయకులు మందుల కిరణ్, చిప్పలపల్లి నరేందర్,లాథినేని వెంకన్న, చిప్పలపల్లి ప్రవీణ్‌కుమార్, చిప్పలపల్లి సైదులు, బుడిగే రఘు, సూరారంరాజు, తోటభాస్కర్‌రెడ్డి, తోట నవీన్ పాల్గొన్నారు.

అదేవిధంగా మండలకేంద్రంలో ఎన్నికల పోలింగ్‌కేంద్రాన్ని పరిశీలించి కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు మందులసూర్య పరిశీలించారు.ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మెన్ నిరంజన్‌రెడ్డి, కాంగ్రెస్ మండలఅధ్యక్షుడు పోలేబోయిన లింగయ్య, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు ఇటికాల చిరంజీవి, డీసీసీ నాయకులు నిమ్మనగోటి జోజి, రాష్ట్ర నాయకులు బాలెంల సైదులు పాల్గొన్నారు.

ఆలేరుటౌన్: ఆలేరు మండల కేంద్రంలో జిల్లా ప్రజా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ప్రశాంత వాతావరణంలో పోలింగ్ జరిగింది. ఉదయం 10 గంటల వరకు పోలింగ్ మందకొడిగా సాగినప్పటికీ 11 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు, ఓటర్లు క్యూలైన్ కట్టి తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు.సాయంత్రం నాలుగు గంటలకే ఎంట్రీ మెయిన్ గేటు మూసివేయడంతో కొంతమంది సమయానికి చేరుకోలేకపోవడంతో వెనుదిరిగారు.నాలుగు గంటల లోపు వెళ్లిన పట్టభద్రులు 6 గంటల వరకు



రాజ పేటలో..

క్యూలైన్‌లో నిలబడి ఓటుహక్కును సద్వినియోగం చేసుకున్నారు.భారీ బ్యాలెట్ పేపర్ రావడంతో ఓటు హక్కు వినియోగించుకునే సందర్భంలో నిమిషాల తరబడి ఎలా వినియోగించుకోవాలో ఓటర్లు తర్జనభజనపడ్డారు.అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా సీఐ కొండల్‌రావు, ఎస్సై వెంకటశ్రీను, ఏఎస్సై మోహన్, పోలీస్ సిబ్బంది బందోబస్తు చేపట్టారు.పట్టణంలోని మెయిన్‌రోడ్‌పై పెట్రోలింగ్ నిర్వహించారు.పోలింగ్‌కేంద్రాల వద్ద మహిళా కానిస్టేబుళ్లను ఏర్పాటు చేశారు. సాయంత్రం సమయం గడిచిపోతుండడంతో ఓటర్లు అసహనం వ్యక్తం చేస్తూ తోపులాడుకున్నారు.పోలీసులు తోపులాటను కట్టడి చేశారు. రైల్వే గేట్ పరిసర ప్రాంతాలలో బీజేపీ, కాంగ్రెస్‌కు చెందిన వారు ప్రచారం నిర్వహించారు.

సంస్థాన్‌లో 71.55 శాతం పోలింగ్



సంస్థాన్‌నారాయణపురంలో..

ప్రశాంతంగా ముగిసిన ఓటింగ్

ఐదు గంటల 5.30 నిమిషాల వరకు కొనసాగిన ఓటింగ్

ఓటు వేయకుండానే వెనుతిరిగిపోయిన ఓటర్లు

సంస్థాన్‌నారాయణపురం: వరంగల్ ఖమ్మం నల్లగొండ పట్టభద్రుల పోలింగ్‌లో మండలంలో 71.55 శాతం ఓటింగ్ నమోదైంది.మూడు గంటల క్యూలో నిల్చుంటే తప్ప ఓటు వేయలేని పరిస్థితి పట్టభద్రులకు ఎదురైంది. క్యూలో నిలబడలేక అనేకమంది ఓటర్లు ఓటు వేయకుండానే నిరాశతో వెన్ను దిరిగి వెళ్లి పోయారు.మండలంలో మొత్తం 1897 మంది ఓటర్లు ఉండగా కేవలం రెండు పోలింగ్‌స్టేషన్లను ఏర్పాటు చేశారు.421 పోలింగ్‌బూత్‌లో 1174 మంది ఓటర్లు,422 పోలింగ్ బూత్ లో 724 మంది ఓటర్లు ఓటు వేసేందుకు పోలింగ్ బూత్‌లు ఏర్పాటు చేశారు.52 మంది అభ్యర్థులు బరిలో ఉండడంతో విశాలమైన బ్యాలెట్టు పేపర్‌లో అభ్యర్థులను వెతుక్కునేందుకు ఒక్కో ఓటరుకు నాలుగు నుంచి ఐదు నిమిషాల సమయం పట్టింది. ఉదయం 8 గంటలకు ప్రారంభమైన ఓటింగ్ సాయంత్రం 4 గంటలకు ముగియాల్సి ఉండగా నాలుగు గంటల తర్వాత 200 మంది ఓటర్లు క్యూలో నిలబడి ఉన్నారు. గంటల తరబడి కిలో నిలబడి ఇబ్బంది ఎదుర్కొన్న ఓటర్లు ఓటు వేయకుండానే నిరాశతో వెనుదిరిగి వెళ్ళిపోయారు.ఓటు నమోదు ప్రక్రియ మొదలుకొని ఓటేసే వరకు పట్టభద్రులకు ప్రభుత్వం, అధికారులు ఇబ్బందులు కలిగించారని పలువురు అఆరోపించారు.ఓటుహక్కును వినియోగించుకోవాలని చెబుతున్నా అధికారులు ఆ మేరకు సౌకర్యాలు కల్పించడంలో విఫలమయ్యారని ఓటర్లు ఆరోపించారు.

ఓటు వేయలేకపోయినా గ్రాడ్యుయేట్లు.

ఓటింగ్ సరళి పరిశీలించిన ఎమ్మెల్యే, మాజీ మంత్రి, మాజీ ఎమ్మెల్యే.



తుర్కపల్లిలో...

77 శాతం నమోదైన పోలింగ్.

రామన్నపేట: పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉపఎన్నికలు మండలంలో ప్రశాంతంగా ముగిశాయి. మొత్తం మండలంలో 77.01శాతం ఓటింగ్ నమోదయింది. మొత్తం గ్రాడ్యుయేట్ ఓట్లు 2,597 ఉండగా పురుషులు 1311, స్త్రీలు 689 మొత్తం 2,000 మంది గ్రాడ్యుయేట్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. సీఐ ఎస్ వెంకటేశ్వర్లు, ఎస్సై సిహెచ్ మల్లయ్య శాంతి భద్రతలను పర్యవేక్షించారు.

ఓటింగ్ సరళిని పరిశీలించిన ఎమ్మెల్యే, మాజీ మంత్రి, మాజీ ఎమ్మెల్యే

నల్గొండ-ఖమ్మం-వరంగల్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఉపఎన్నికల ఓటింగ్ సరళిని కాంగ్రెస్ నాయకులను కలుసుకొని స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు సిరిగిరెడ్డి మల్లారెడ్డి, నాయకులు గంగుల వెంకట రాజారెడ్డి, పూస బాలకిషన్, జినుకల ప్రభాకర్, పున్న రమేష్, అక్రమ్ తదితరులు ఉన్నారు.బీఆర్ఎస్ పార్టీ నాయకులను మాజీమంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఓటింగ్ సరళని అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ



వలిగొండలో...



చౌటుప్పల్‌లో..

మండల ప్రధాన కార్యదర్శి పోచబోయిన మల్లేశం, సాల్వేర్ అశోక్, పోతరాజు సాయికుమార్, ఖమ్మంపాటి శ్రీనివాస్, బొక్క మాధవరెడ్డి, బొడ్డు అల్లయ్య, ముక్కామల సత్తయ్య, ఆవుల శ్రీధర్, తదితరులు ఉన్నారు.

ఓటు వేయకుండా వెనుదిరిగిన గ్రాడ్యుయేట్లు

పోలింగ్ ముగిసే నాలుగు గంటల సమయానికి రెండు, మూడు నిమిషాలు ఆలస్యంగా నలుగురు గ్రాడ్యుయేట్లు గేట్ వరకు చేరుకున్న అధికారులు ఓటు వేయడానికి లోపలికి అనుమతించలేదు.దీంతో వెనుదిరిగారు.

చౌటుప్పల్‌లో పోలింగ్ శాతం 78.64

చౌటుప్పల్ : చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ప్రాథమికోన్నత పాఠశాలల్లో ఐదు పోలింగ్‌కేంద్రాల్లో నిర్వహించిన నల్లగొండ,



చౌటుప్పల్‌లో..



రామన్నపేటలో...



ఆలేరులో...

ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో మండలంలోని మొత్తం ఓటర్లు 3854కుగాను 3031 ఓట్లు పోలయ్యాయి. ఇందులో పురుషులు 1752, స్త్రీలు 1279 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు.78.64శాతం పోలింగ్ నమోదైంది.

భూదాన్‌పోచంపల్లి:పట్టబద్రులు మండలవ్యాప్తంగా 1966 ఓటర్లు ఉండగా 16 56 ఓట్లు పోలయ్యాయి.85శాతంగా పోలింగ్ నమోదైంది.ఎంపీపీ మాడుగుల ప్రభాకర్‌రెడ్డి తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. పోలింగ్‌బూత్‌లను మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి, జెడ్పీ చైర్మెన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి,చింత వెంకటేశ్వర్‌రెడ్డి, బీజేపీ రాష్ట్ర నాయకులు గూడూరు నారాయణరెడ్డి, ఏనుగు సుదర్శన్‌రెడ్డి పరిశీలించారు.తహసీల్దార్ శ్రీకాంత్‌రెడ్డి, ఆర్ఐ వెంకట్‌రెడ్డి, ఏఓ ఎజాస్‌అలీఖాన్, ఎస్సై భాస్కర్‌రెడ్డి, పోలీస్ సిబ్బంది బందోబస్తు ఏర్పాటు చేశారు.

రాజపేటలో 75 శాతం పోలింగ్

రాజపేట: రాజపేట బాలుర ఉన్నత పాఠశాలలో ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరగగా, ఒక్కొక్క ఓటరు ఓటు



రామన్నపేటలో...

వేసేందుకు సమయం ఎక్కువ పడుతుండడం, 998 పట్టభద్రులైన ఓటర్లు ఉండగా ఒకే పోలింగ్ బూత్ కావడంతో ఎనిమిది గంటల నుండి బారులు తీరాల్సిన పరిస్థితి ఏర్పడింది. సాయంత్రం నాలుగు గంటల తర్వాత కూడా ఓటు వేసేందుకు లైన్‌లో నిలబడ్డారు. పోలింగ్ 75శాతంగా నమోదైంది. మొత్తం 990 మంది ఓటర్లు ఉండగా అందులో పురుషులు 665 మహిళలు 333 మంది ఉండగా 749 మంది ఓటు వేశారు.అందులో పురుషులు 500 మంది కాగా



అడ్డగూడూర్‌లో..

మహిళలు 249 మంది ఉన్నారు.సాయంత్రం నాలుగు గంటల వరకు 618 మంది ఓటు వేయగా నాలుగు గంటల తర్వాత 131 మంది క్యూలైన్లో నిలుచుని తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. సాయంత్రం 6:30 వరకు పోలింగ్ కొనసాగింది .పోలింగ్‌బూతులు ఏర్పాటు చేస్తే బాగుండేదని ఓటర్లు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఎస్సై సుధాకర్‌రెడ్డి పహారాలో పోలీసులు ప్రత్యేక బందోబస్తు నిర్వహించారు. అదేవిధంగా పోలింగ్‌కేంద్రాన్ని అడిషనల్ డీసీసీ లక్ష్మీనారాయణ పరిశీలించారు. పోలింగ్ సరళి భద్రతా ఏర్పాట్లు పరిస్థితులను ఆయన ఎస్సై సుధాకర్‌రెడ్డిని అడిగి తెలుసుకుని సంతోషం వ్యక్తం చేశారు. ఆయన వెంట యాదగిరిగుట్ట ఏసీపీ రమేశ్ తదితరులు ఉన్నారు.

పద్మ అవార్డులకు అభ్యర్థుల నుంచి దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-భువనగిరికలెక్టరేట్

గణతంత్ర దినోత్సవం - 2025 సందర్భంగా వివిధరంగాలలో ప్రముఖులకు కేంద్ర ప్రభుత్వం అందచేసే పద్మ అవార్డులకు సిఫారసు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్టు, జూన్ 1వ తేదీ లోపు దరఖాస్తులు చేసుకోవాలని యాదాద్రి భువనగిరి జిల్లా క్రీడా, యువజన అధికారి కే.ధనుంజయలు సోమవారం ఒక ప్రకటనలో కోరారు. యాదాద్రి భువనగిరి జిల్లాకు చెందిన వారు రాష్ట్ర , జాతీయ స్థాయిలో కళారంగం, సామాజిక సేవ, ప్రజాసేవ, విజ్ఞానశాస్త్రం, ఇంజనీరింగ్, వ్యాపారం, పరిశ్రమలు, వైద్యశాస్త్రం, సాహిత్యము, విద్య, క్రీడలు, ఇతర రంగాలలో విశేష కృషి చేసిన వారు దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. తాము చేసిన కార్యక్రమాలను (800) పదాలకు మించకుండా, www.padmaawards.gov.in వెబ్‌సైట్‌లో నిర్ణీత దరఖాస్తును నింపాలని, ఆ దరఖాస్తులను సంబందిత ధ్రువపత్రాలతో (3) సెట్లను జిల్లా యువజన, క్రీడల అధికారి కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.

జిల్లాలో ఓటరు రేటు రూ.500కు ఫిక్స్

నవతెలంగాణ-భువనగిరి

మేధావులను చట్టసభల్లోకి పంపించాలని మేధావులు వినియోగించే ఓటు ధర రూ.500తో ముగుస్తుంది.ఎమ్మెల్సీ ఓట్ల సందర్భంగా జిల్లాలో ఓట్ల రేట్లు రూ.500కు ఫిక్స్ అయ్యాయి. దీంతో అధికార ప్రతిపక్ష నాయకులు గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో ఎలాగైనా ఓట్లు సాధించాలనే లక్ష్యంతో అధికార, ప్రతిపక్ష పార్టీల నాయకులు ఓటుకు రూ.500 చొప్పున పంపిణీ చేశారు. ఆయా పార్టీ నాయకులు మాజీ సర్పంచులకు, గ్రామ శాఖ అధ్యక్షులకు పంపిణీ బాధ్యతలు అప్పగించినట్టు తెలిసింది.దీంతోపాటు మిగిలిపోయిన వారికి పోలింగ్‌కేంద్రాలకు సమీపంలో సోమవారం ఉదయం నుంచి పోలింగ్ ముగిసేంత వరకు గ్రాడ్యుయేట్ ఓటర్లకు యథేచ్ఛగా డబ్బులు పంపిణీ చేశారు.పోల్‌చిట్టీలతో డబ్బుల కోసం ఓటర్ల బారులు తీరారు. మేధావులుగా చెప్పుకునే మేధావి వర్గాలు నోటు తీసుకున్న తర్వాతే ఓటుకు వెళ్లడంగమనార్హం.బహిర్గతంగా జరుగుతున్న ఎన్నికలఅధికారులు, పోలీసు యంత్రాంగం వ్యవహరిస్తున్నారు.

కాంగ్రెస్‌లో చేరికలు

నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్



యాదగిరిగుట్ట మండలం మాసాయిపేట సోమవారం, గ్రామంలోని యువకులు బీఆర్ఎస్‌కు రాజీనామా చేసి కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు పాండవుల సత్య ప్రకాష్ ఆధ్వర్యంలో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. చేరిన వారిలో గజం మహేందర్, వాకిటి బాబు, పిట్టల శ్రీకాంత్, నవీన్, బాను, ప్రశాంత్, గజం కరుణాకర్, వాకిటి కర్నాకర్, మేకల కనకయ్య వెంకటేష్, భరత్, భాను ప్రకాష్ తదితరులు ఉన్నారు.ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట మండల వర్కింగ్ ప్రెసిడెంట్, పీఏసీఎస్ డైరెక్టర్ ఏమాల ఏలేందర్‌రెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ కోల లింగయ్యగౌడ్, మాజీ వార్డుసభ్యులు కళ్లెం విజయ జహంగీర్, మండల కో ఆప్షన్ సభ్యులు ఎండి.యాకుబ్ పాల్గొన్నారు.

తొలి ప్రధాని జవహర్ లాల్‌నెహ్రూ వర్థంతి

నవతెలంగాణ-భువనగిరి అర్బన్

పట్టణంలోని ప్రిన్స్ చౌరస్తాలో సోమవారం కాంగ్రెస్ సేవాదళ్ ఆధ్వర్యంలో భారత దేశ తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ వర్థంతి నిర్వహించారు. ఆయనచిత్రపటానికి కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి పిట్టల బాలరాజు, మున్సిపల్ చైర్మెన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ప్రోత్నక్ ప్రమోద్‌కుమార్, మున్సిపల్ మాజీ చైర్మెన్ బర్రె జహంగీర్,మజీద్, టీపీసీసీ కార్యదర్శి తంగెళ్లపల్లిరవికుమార్, సేవాదళ్ జనరల్ సెక్రెటరీ ఎండి వాజిద్,టౌన్ ప్రెసిడెంట్ డాకూరి ప్రకాష్, సోమ రవీందర్‌రెడ్డి,టౌన్ మహిళా అధ్యక్షురాలు స్వాతి ,బీసీ సెల్ అధ్యక్షులు కాలియా నాగరాజు, మైనార్టీ కోఆప్షన్ సభ్యులు ముల్లానుషా, డీసీసీ జనరల్ సెక్రెటరీ ఎండి బజార్, యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి సాల్వే ఉపేందర్ పాల్గొన్నారు.

తీన్మార్ మల్లన్న గెలుపు తథ్యం

చౌటుప్పల్ :నల్లగొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఉపఎన్నికల్లో సీపీఐ(ఎం), సీపీఐ బలపర్చిన కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న గెలుపు తథ్యమని చౌటుప్పల్ మున్సిపాలిటీ సీపీఐ(ఎం) కార్యదర్శివర్గ సభ్యులు దండ అరుణ్‌కుమార్ అన్నారు.సోమవారం చౌటుప్పల్ పట్టణకేంద్రంలో నిర్వహించిన ఎమ్మెల్సీ ఉపఎన్నికల్లో సీపీఐ(ఎం) నాయకులు ఓటుహక్కు వినియోగించు కున్నారు.ఈ సందర్భంగా అరుణ్‌కుమార్ మాట్లాడుతూ శాసనమండలిలో పేద, బడుగు, బలహీన వర్గాల కోసం ప్రశ్నించే గొంతుక ఉండాలని తీన్మార్ మల్లన్న వైపు పట్టభద్రులంతా ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండలకార్యదర్శివర్గ సభ్యులు తడక మోహన్, పల్లె మధు, బోదాసు వెంకటేశ్, ఎమ్.డి.ఖయ్యూమ్ పాల్గొన్నారు.



ముదిగొండ రాములు మృతి పట్ల సంతాపం

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

సీపీఐ మండలకార్యదర్శి ముదిగొండ రాములు సోమవారం మండలంలోని బస్వాపురంలో మృతి చెందారు.కాగా ఆయన మృతదేహాన్ని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీసభ్యులు కొండమడుగు నర్సింహ, మండలకార్యదర్శి దయ్యాల నర్సింహ సందర్శించి సంతాపం తెలిపారు.మృతదేహంపై పూలమాలలేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శివర్గ సభ్యులు అన్నంపట్ల కృష్ణ, మండల కమిటీ సభ్యులు రాసాల వెంకటేశం, శాఖ కార్యదర్శి నరాల చంద్రయ్య, సభ్యులు మధ్యపురం బాలనర్సింహ, ఉడుత విష్ణు, మచ్చభాస్కర్, ముదిగొండకృష్ణ, ఉడుత వెంకటేశం, రాసాల దేవేందర్, ఎంఏ.రెహమాన్, రాసాల ఐలయ్య, ఉడుత దశరథ, నరాల వెంకటేశం, కావడి శ్రీను పాల్గొన్నారు.



ప్రయివేట్ పాఠశాలలో బుక్స్, యూనిఫామ్స్ దందాను అరికట్టాలి

నవతెలంగాణ-బీబీనగర్

ప్రయివేట్,కార్పొరేట్ పాఠశాలలో స్కూల్ బుక్స్, యూనిఫామ్స్ దందాను అరికట్టాలని ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు లోకదాస్ పవన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారంఆయన విలేకర్లతో మాట్లాడారు.మండలకేంద్రంతో పాటు మండలంలోని పలు ప్రయివేట్, కార్పొరేట్ పాఠశాలలు విద్య సంవత్సరం ప్రారంభం కాకముందే అడ్మిషన్లు ప్రారంభించి వేలాది రూపాయలు వసూలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఈ విద్య సంవత్సరం ఫీజులు డిక్లరేషన్ కాకముందే ప్రయివేట్,కార్పొరేట్ పాఠశాలలు 10 నుండి 30 శాతం వరకు పెంచాయన్నారు.బుక్స్ ,యునిఫామ్స్ పేరుతో ఎల్‌కేజీ రూ.5వేల నుండి రూ.10వేల వరకు వసూలు చేస్తున్నాయని విమర్శించారు.ఈవిషయమై తెలిసినా విద్యాశాఖ అధికారులు చూసీ చూడనట్టుగా వ్యవహరిస్తున్నాయని విమర్శించారు.ఇప్పటికైనా అధికారులు దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని కోరారు.

'రమాబాయి త్యాగం మరువలేనిది'

నవతెలంగాణ-రాజపేట

రమాబాయి అంబేద్కర్ త్యాగం మరువలేదని ఎంఈఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఇంజ మహేష్ అన్నారు.సోమవారం మండలకేంద్రంలో రమాబాయి చిత్రపటానికి ఆయన పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు బట్టురామచంద్రయ్య, మానిటరింగ్ కమిటీ సభ్యులు, సిరిపంగ శివలింగం, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఇటికాల దేవేందర్‌మాదిగ, జాతీయ మానవహక్కుల కమిటీ జిల్లా అధ్యక్షులు సగ్గు లక్ష్మణ్, ఎరుకలసంఘం జిల్లా అధ్యక్షులు కూతాడు సురేష్, తదితరులు పాల్గొన్నారు.



ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికలు

చింతలపాలెం:ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిసాయని ఎన్నికల నిర్వహణ అధికారి, తహశీల్దార్ సురేందర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో మొత్తం 791 ఉండగా, 598 ఓట్లు పోలయ్యాయని పోలింగ్ 75.6 శాతం పోలింగా జరిగిందని అన్నారు. పోలింగ్ కెంద్రాలను కోదాడ సిఐ రజిత రెడ్డి పరిశీలించారు.

పలు గ్రామాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నవతెలంగాణ-చింతలపాలెం

మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని తమ్మారం గ్రామాలలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని మండల విద్యాధికారి హారిక విలేకరులతో ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 33/11KV గుడిమల్కాపురం సబ్ స్టేషన్ పరిధిలోని చింతలపాలెం, తమ్మారం ఫీడర్ లైన్‌లో విద్యుత్ మరమ్మతులు ఉన్నందువలన 28/05/2024న ఉదయం 7 గంటల నుండి 10 గంటల వరకు విద్యుత్ సరఫరాకి అంతరాయం కలుగుతుందని తెలిపారు. కావున వినియోగదారులు అందరు గమనించి సహకరించగలరని మనవి చేశారు.

ఎమ్మెల్సీ ఓటింగ్ 74.3 శాతం

- 23 27 గాను 1729 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు
- మందకొడిగా సాగిన ఎమ్మెల్సీ ఓటింగ్ ప్రక్రియ
- 5గంటల 15 నిమిషాల వరకు క్యూ లైన్ లో నిలిచి ఉన్న ఓటర్లు
- తనపై దాడి చేశారని స్వతంత్ర అభ్యర్థి అశోక్ పోలీస్ స్టేషన్లో నిరసన
- పోలింగ్ కింద్రాన్ని పరిశీలించిన అడిషనల్ ఎస్పీ రాములు నాయక్
- తప్పులు తడకగా ఓటర్ స్లిప్పులు..
- క్యూ లైన్ లో.. నిలబడలేక వెనుదిరిగిన ఓటర్లు



నవతెలంగాణ-నార్కట్‌పల్లి

. నల్గొండ ఖమ్మం వరంగల్ పట్టబద్దుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక సోమవారం మండల కేంద్రంలోని ఎంఆర్సీ ఆవరణలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో రెండు పోలింగ్ కేంద్రాల్లో ఎన్నిక నిర్వహించారు. మండల వ్యాప్తంగా 23 27 మంది పట్టభద్రులు ఓటు నమోదు చేసుకొని కేవలం 1729 మంది మాత్రమే ఓటు హక్కును వినియోగించుకున్నారు. 74.3% ఓటింగ్ నమోదు అయినట్లు సెక్టార్ ఆఫీసర్ ఎల్ వెంకటేశ్వరరావు పేర్కొన్నారు.



మందకొడిగా సాగిన ఎమ్మెల్సీ ఓటింగ్ ప్రక్రియ

ఉదయం 8 గంటలకు ప్రారంభమైన పోలింగ్ సాయంత్రం నాలుగు గంటలకు పూర్తి కావలసి ఉండగా. ఉదయం నుంచి మందకొడిగా సాగిన పోలింగ్ సాయంత్రం ఐదు గంటల 15 నిమిషాల వరకు పోలింగ్ కొనసాగింది. 565 పోలింగ్ కేంద్రంలో మొత్తం 1166 మంది ఓటర్లు ఉండగా అందులో పురుషులు 732 మహిళలు 434 మంది ఓటర్లు ఉన్నారు 563 మంది పురుషులు 323 మంది మహిళలు ఓటు హక్కును వినియోగించుకున్నారు 1166 మంది గాను 886 మంది ఓటు హక్కును వినియోగించుకున్నట్లు ఎన్నికల అధికారులు పేర్కొన్నారు. 566 పోలింగ్ కేంద్రం లో మొత్తం 1161 మంది ఓటర్లు ఉండగా అందులో 706 మంది పురుషులు, 45 5మంది మహిళలు ఉన్నారు. 524 మంది పురుషులు 319 మంది మహిళలు ఓటు హక్కును వినియోగించుకున్నారు. 1161 మంది గాను 843 మంది ఓటు హక్కును వినియోగించుకున్నట్లు అధికారులు ప్రకటించారు. ఉదయం 8 గంటల నుంచి 10 గంటల వరకు 200 ఓట్లు కూడా పోలింగ్ కాలేదు. 10 గంటల తర్వాత పట్టబద్దులు పోలింగ్ కేంద్రాలకు చేరుకోవడం ప్రారంభించారు.

5గంటల 15 నిమిషాల వరకు క్యూ లైన్ లో నిలిచి ఉన్న ఓటర్లు

సుదూర ప్రాంతాల్లో నివాసముండే పట్టబద్రులు కేవలం మండల కేంద్రంలో మాత్రమే పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయడంతో. క్యూ లైన్ లో గంటకు పైకి బడి నిలబడి ఓటు హక్కును వినియోగించుకున్నారు. సాయంత్రం 4 గంటల వరకు 565 పోలింగ్ కేంద్రంలో 764 మంది ఓటు హక్కును వినియోగించుకుంటే 4 గంటల తర్వాత 112 మంది క్యూ లైన్ లో నిలబడి ఓటు హక్కును వినియోగించుకున్నారు. అదేవిధంగా 56 6పోలింగ్ కేంద్రంలో. 742 మంది ఓటు హక్కును వినియోగించుకుంటే.4 గంటల తర్వాత క్యూలైన్లో నిలబడి 101 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. మందకోడిగాసాగుతున్న పోలింగ్ ను వేగవంతం చేసేందుకు గాను. సెక్టర్ అధికారి ఎల్ వెంకటేశ్వరరావు ఎన్నికల అధికారులతో కలిసి. అదనంగా మరో రెండు కేంద్రాలు ఏర్పాటు చేయడంతో పోలింగ్ సరళి వేగవంతమైంది.



తనపై దాడి చేశారని స్వతంత్ర అభ్యర్థి అశోక్ పోలీస్ స్టేషన్లో నిరసన

ఒక పార్టీకి చెందిన కార్యకర్తలు తమ గెలుపును అడ్డుకోవడం కోసం మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్ లో ఓటర్లకు డబ్బులు పంపిణీ చేస్తున్నారని విషయం తెలుసుకుని వారిని అడ్డుకునేందుకు ప్రయత్నించగా తమపై దాడి చేశారని తన సెల్ ఫోన్ ధ్వంసం చేశారని స్వతంత్ర అభ్యర్థి అశోక్ స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసి పోలీస్ స్టేషన్ ఆవరణలో నిరసన వ్యక్తం చేశారు. ఒక పార్టీకి చెందిన పోలింగ్ ఏజెంట్లకు భోజన వసతులను ఏర్పాటు చేసేందుకు ఫంక్షన్ హాల్ లో సమావేశం ఏర్పాటు చేసుకుంటే స్వతంత్ర అభ్యర్థి అక్కడికి చేరుకొని రాద్ధాంతం చేసి దాడి చేసినట్లు ఆ పార్టీ శ్రేణులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎట్టకేలకు నల్లగొండ అడిషనల్ ఎస్పీ రాములు నాయక్. జోక్యం చేసుకొని ఆ స్వతంత్ర అభ్యర్థికి వ్యక్తిగత అంగరక్షకుని సౌకర్యం కల్పించి పంపించినట్లు పోలీసులు పేర్కొన్నారు.

పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన అడిషనల్ ఎస్పీ రాములు నాయక్

నల్లగొండ ఖమ్మం వరంగల్ పట్టభద్రుల ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటన చోటు చేసుకోకుండా పోలీసులు అప్రమత్తం గా ఉండి భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు అడిషనల్ ఎస్పీ రాముల నాయక్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని పోలింగ్ కేంద్రాలను, పోలీసు భద్రత విషయాలను ఆయన పరిశీలించారు. సెల్ ఫోన్లు, పెన్నులు, వాటర్ బాటిళ్లు పోలింగ్ కేంద్రంలోకి తీసుకెళ్లనీయకుండా స్థానిక ఎస్సై నర్ర అంతిరెడ్డి సారధ్యంలో పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు.

తప్పులు తడకగా ఓటర్ స్లిప్పులు..

ఓటు హక్కును వినియోగించుకునేందుకు గాను ఓటర్లకు సరఫరా చేసిన ఓటర్ స్లిప్పులు తప్పులు తడకగా ముద్రించబడ్డాయి. ఒకే స్లిప్పుపై రెండు పోలింగ్ కేంద్రాలు సూచిస్తూ ముద్రించబడ్డాయి. దీంతో ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకునేందుకు క్యూ లైన్‌లో అరగంటకు పైబడి నిలబడి ఓటు హక్కును వినియోగించుకునేందుకు పోలింగ్ కేంద్రంలో వెళ్లగానే ఈ కేంద్రం కాదు పక్క కేంద్రంలోకి వెళ్ళండి అని అధికారులు చెప్పడం ఓటర్లు బిక్క మొహం వేసుకొని తిరిగి క్యూ లైన్ లో నిలబడి ఓటు హక్కును వినియోగించుకున్నారు.

క్యూ లైన్ లో.. నిలబడలేక వెనుదిరిగిన ఓటర్లు...

పట్టభద్రుల ఎన్నిక కోసం మండల కేంద్రంలో కేవలం రెండు పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడంతో. సుధీర ప్రాంతాల నుంచి ఓటు వేసేందుకు వచ్చిన పట్టభద్రులు. క్యూలైన్లను చూసి ఈ లైన్ లో 'మేము ఎక్కడ నిలబడతాము. మాకు ఓటు వద్దు పాడు వద్దు. గంటల తరబడి క్యూలో నిలబడి ఓటు హక్కును వినియోగించుకోవడం తమవల్ల కాదు'అని 200 మంది పైగా ఓటర్లు వెనుదిరిగిపోయినట్లు తెలుస్తుంది.



పెద్ద అడిశర్లపల్లి: ఉమ్మడి మండలంలోని రెండు పోలింగ్ కేంద్రాలలో. ప్రశాంతంగా ముగిసిన ఉమ్మడి నల్గొండ-ఖమ్మం-వరంగల్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలు.ఉమ్మడి మండలంలో మొత్తం ఓట్లు 1286కు గాను 962 మంది పట్టభద్రులు ఓట్లు వేశారని,ఇందులో పురుషులు 699మంది,మహిళలు 263మంది తమ ఓటు హక్కు వినియోగించుకొగా 74.80శాతం ఓట్లు పోలయ్యాయని ఎన్నికల అధికారిగా వ్యవహరించిన తహశీల్దార్ శ్రీనివాస్ రావు తెలిపారు.దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ పోలింగ్ కేంద్రాలను సందర్శించి పోలింగ్ సరళిని తమ నాయకులను అడిగి తెలుసుకున్నారు.వారి వెంట సీపీఐ జిల్లా నాయకులు కలకొండ కాంతయ్య,కాంగ్రెస్ నాయకులు సిరాజ్ ఖాన్,నెర్మటి సతీష్ రెడ్డి,కె.శ్రీనివాస్ రెడ్డి,మాజీ సర్పంచ్ శీలం శేఖర్ రెడ్డి,రుక్మా రెడ్డి,టి.పరమేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



ఓటు హక్కును వినియోగించుకున్న పలువురు నాయకులు

నవతెలంగాణ-తిరుమలగిరి

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పోలింగ్ బూత్ నెంబర్ 448, 449 లలో సోమవారం జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో పలువురు నాయకులు ప్రజాప్రతినిధులు వారి ఓటు హక్కును వినియోగించుకున్నారు. వీరిలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎల్సోజు నరేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావత్ జిమ్మిలాల్, జిల్లా నాయకులు సుంకరి జనార్ధన్, దుంపల కృష్ణారెడ్డి వారి సతీమణి, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షుడు కందుకూరి అంబేద్కర్, మీడియా ఇన్చార్జి కందుకూరి లక్ష్మయ్య సతీమణి మంగ, నాయకులు శాగంటి రాములు, ఎల్సోజు నవీన్, నవతెలంగాణ రిపోర్టర్ నెల్లుట్ల రాజు సతీమణి సునీత, తదితరులు వారి ఓటు హక్కును ఉపయోగించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓటు హక్కు కలిగి ఉన్న పట్టభద్రులు ప్రతి ఒక్కరు విధిగా తమ ఓటుహక్కును వినియోగించుకోవాలన్నారు.

కోదాడలో 73.73 శాతం పోలింగ్

నవతెలంగాణ-కోదాడరూరల్

కోదాడ డివిజన్‌లో మొత్తం 22 పోలింగ్ కేంద్రాలు ఉండగా అందులో మొత్తం 12185 మంది ఓటర్లు ఉన్నారు. పురుషుల ఓట్లు 8120 కాగా మహిళలవి 4065 ఓట్లు ఉన్నవి. ఇందులో మొత్తం 8984 మంది పట్ట బద్రులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పురుషులు 6,070 మహిళలు 2,914 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పట్టణ సిఐ రాము ఆధ్వర్యంలో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేశారు. పోలింగ్ కేంద్రాల వద్ద 200 మీటర్ల పరిధితో కేంద్రాల వద్ద ఓటర్లు గుమి కూడకుండా చేపట్టిన చర్యలు ఉపయోగపడింది. పోలింగ్ కేంద్రాలకు సెల్ ఫోన్లు అనుమతించకుండా కఠిన చర్యలు తీసుకున్నారు. ఆయా పార్టీలకు చెందిన నాయకులు బయట ఓటర్లకు పోలింగ్ చిట్టిలను అందజేస్తూ తమ అభ్యర్థికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు.

మొదలైన ఖరీఫ్ సాగు

- ముందస్తు వర్షాలతో రైతుల ఆనందం
- కల్తీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు
- జిల్లా వ్యవసాయ అధికారి కే.అనురాధ

నవతెలంగాణ-భువనగిరి

యాదాద్రి భువనగిరి జిల్లాలో ఖరీఫ్ సాగు చేయడానికి రైతులు తమ పొలాల్లో దున్నకాలు ప్రారంభించారు.విత్తనాలను కొనుగోలు చేస్తున్నారు. గతంలో కంటే ఎక్కువగా ప్రస్తుతం సన్నరకం వరి విత్తనాలు వేయడానికి ఆసక్తి చూపుతున్నారు. ఖరీఫ్ పంట వర్షంపై ఆధారపడి రుతుపవనాల రాక నుంచి రుతుపవనాల తిరోగమనం వరకు పండించే పంటలే ఖరీఫ్ పంటలు. ఆసియా ఉపఖండంలోనే ఈ పద్ధతిని అవలంబిస్తారు.శరదృతువులో సాగు ప్రారంభించి కోతకు వచ్చే పంటలను రుతుపవన పంటలని పిలుస్తారు.



పచ్చిరొట్టె పైరు సాగు

వర్షాకాలం సీజన్ ప్రారంభం కావడంతో మే,జూన్ నెలలో పచ్చిరొట్ట సాగు విత్తనాలైన జీలు,జనుము విత్తనాలు చల్లేందుకు రైతులు సన్నద్ధమవుతున్నారు.

పచ్చిరొట్టె ప్రయోజనాలు

పచ్చి రొట్టెర్లు నేలలో చల్లేటప్పుడు జరిగే రసాయన ప్రక్రియ వల్ల భూమిలోని పోషక పదార్థాలు మొక్కలకు సులభంగా లభ్యమవుతాయి.భౌతిక లక్షణాలు వృద్ధి చెందడమే కాకుండా నత్రజని ఎరువుల వాడకాన్ని 25 నుండి 30 శాతం వరకు తగ్గించవచ్చు .నేల నీటినిల్వ సామర్థ్యం వృద్ధి చెందడంతో పాటు నేలకోతను తగ్గించవచ్చు. పచ్చిరొట్టె ఎరువులు, సేంద్రియ ఎరువులు నీటి ద్వారా నేలలో మేలు చేసే సూక్ష్మజీవుల వృద్ధి, మొక్కలకు రోగ నిరోధక శక్తిని పెంచడంతో పాటు నేల ద్వారా సంక్రమించే తెగుళ్లను అరికడుతుంది. భూమి గుల్లబారి పంట మొక్కల వేలకు అవసరమయ్యే గాలి నీరు పుష్కలంగా అందుతాయి.చౌడు సమస్యను తొలగించడంతో పాటు భూసార పరిరక్షణకు తోడ్పడతాయి.ముఖ్యంగా వరిసాగు చేసే ప్రాంతాలలో వరి పంట ముందు పచ్చిరొట్ట పైరుసాగు చేయడం వల్ల బియ్యంలో విటమిన్లు, మాంసకృతుల శాతం పెరిగినట్లు పరిశోధన ఫలితాలలో వెల్లడైంది.దిగుబడి సుమారుగా 10 నుండి 20 శాతం పెరుగుతుందని రుజువైంది.

పత్తి సాగు పెరిగే అవకాశం

జిల్లాలో గతంలో కంటే పత్తి సాగు పెరిగే అవకాశం ఉంది ప్రభుత్వము సన్నరకం వరి ధాన్యానికి రూ.500 బోనస్ ఇస్తానని ప్రకటించడంతో వరి నుండి పత్తి వైపు రైతులు ఆసక్తి చూపే అవకాశం ఉంది.వాతావరణ శాఖ ముందస్తుగా వర్షాలు వస్తాయన్న సమాచారం ఇవ్వడంతో జిల్లాలో దున్నకాలు ప్రారంభించారు.2023 సంవత్సరంలో పత్తి 1,2,47.30 ఎకరాలలో, వరి 3,569.13 ఎకరాలు నూనె గింజలు 45.04, చిరుధాన్యాలు 150.49, పప్పు ధాన్యాలు 32,482.39 ఎకరాల సాగుతో మొత్తం4 9368.76 ఎకరాలలో సాగైంది.ఈ సంవత్సరం వ్యవసాయశాఖ అంచనా ప్రకారం క్వింటాళ్ల లో1,35000 ఎకరాలు, వరి 2,85,500, చిరుధాన్యాలు 200 నూనె గింజలు, 150 పప్పు ధాన్యాలు 8,500 మొత్తం 4,59,850 ఎకరాలలో పంట సాగు పెరిగే అవకాశముందని అంచనా వేశారు. వీటికి క్వింటాళ్లలో 2,70,000 పత్తి విత్తనాలు, వరి 71,012.50, నూనె గింజలు 63.45 క్వింటాలు విత్తనాలు అవసరం ఉన్నాయి.ఈ పంటలకు టన్నులలో యూరియా 35.260, డీఏపీ 14,530 ఎంఎస్‌పీ 5812 కాంప్లెక్స్ 23,248 మొత్తం 80,594 ఎరువుల అవసరం ఉంది.

నకిలీ విత్తనాల బెడద

యాదాద్రి భువనగిరి జిల్లాలో కల్తీ విత్తనాల ముఖ్యంగా పత్తి, కూరగాయల విత్తనాల బెడద ఎక్కువగా ఉంది. జిల్లాలోని మారుమూల మండలాలలో ప్రాంతాలలో, పత్తి సాగు అధికంగా అయ్యే ప్రాంతాలలో, నల్లరేగడి ఉన్న ప్రాంతాలలో ఇతర రాష్ట్రాల నుండి ఈ ప్రాంతానికి వచ్చి అత్యధిక పత్తి దిగుబడి వస్తుందని చెప్పి రైతులకు కల్తీ విత్తనాలను అమ్ముతున్నారు. జిల్లాలో పలు ప్రాంతాలలో విత్తనాల ఉత్పత్తి చేసి అమ్ముతున్నట్లు సమాచారం. ప్రభుత్వం సుమారు 70 శాతం సింగిల్ విండో ద్వారా ఎరువుల అమ్మకాలను చేయిస్తున్నారు.ప్రయివేట్ వారు రవాణా, హమాలీ,టోల్‌గేట్ల ఖర్చు పేరుమీద అందరూ షాపుల వారు రూ.40 ఎక్కువ తీసుకుంటుండగా మరికొందరి నుంచి రూ 100 నుండి రూ200 రూపాయలు అధికంగా తీసుకుంటున్నారని ఆరోపణలు ఉన్నాయి. కృత్రిమంగా ఎరువుల కొరతను సృష్టిస్తున్నట్లు సమాచారం

చర్యలు తీసుకుంటాం

జిల్లా వ్యవసాయ పాత జిల్లా అధికారి కే.అనురాధ

జిల్లాలో నకిలీవిత్తనాలు అమ్మితే కఠినచర్యలు తీసుకుంటాం.ప్రభుత్వ అనుమతి ఉన్న ఎరువుల దుకాణాలలో మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలని కోరారు.ప్రయివేట్ వ్యక్తులు అమ్మే విత్తనాల్లో సరైనవి ఉండవని అందుకే వారు తక్కువ ధరకు రైతులకు విక్రయిస్తారు.గతేడాది నకిలీ విత్తనాలు విక్రయిస్తున్న వారిపై నిఘాపెట్టి పట్టుకున్నాం.ఇతర ప్రాంతాలు వారు అనుమతి లేకుండా విత్తనాలు అమ్మితే తమకు సమాచారం అందించాలి.రైతులు నష్టపోవద్దు,నకిలీ విత్తనాల బారిన పడొద్దు.భూసారం పెంచడానికి ప్రభుత్వ వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో జీలుగు, జనుము విత్తనాలను సబ్సిడీ మీద అందజేస్తున్నాం.వాటిని రైతులు తీసుకొని తమ పొలాలలో పండించాలి. పచ్చిరొట్టెను అలానే దున్ని అనంతరం ఆ భూమిలో పంటలు పండించుకుంటే భూసారం పెరిగి దిగుబడి పెరిగే అవకాశం ఉంది.

తీన్మార్ మల్లన్నను ఆదరించిన ఓటర్లు

- ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఉమ్మడి నల్లగొండ,వరంగల్,ఖమ్మం పట్టభద్రుల ఉపఎన్నికలలో కాంగ్రెస్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను ఓటర్లు ఎంతో ఆదరించారని, ఆయన మల్లన్న గెలుపు ఖాయమని రాష్ట్ర ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య తెలిపారు.ఎమ్మెల్సీ ఉప ఎన్నికలలో భాగంగా మండలకేంద్రంలో సోమవారం పోలింగ్‌స్టేషన్లను ఆయన సందర్శించి మాట్లాడారు. తీన్మార్ మల్లన్న. ఎమ్మెల్సీగా మంచి మెజార్టీతో గెలుస్తున్నారని తెలిపారు. పట్టభద్రులందరూ ఆయనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్‌రెడ్డి, కాంగ్రెస్ మహిళా జిల్లా అధ్యక్షురాలు నీలం పద్మ వెంకటస్వామి, కాంగ్రెస్ మండల ,పట్టణ అధ్యక్షులు కే.వెంకటేశ్వరరాజు, ఎంపి ఎజాజ్, పీఏసీఎస్ డైరెక్టర్ కె.సాగర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ కందగట్ల నిర్మలనరేందర్, కౌన్సిలర్ గుత్తా సమంతరెడ్డి, జాలపు వనజారాంరెడ్డి, ఎమ్మెస్ విజయ్‌కుమార్,బిజాని భాస్కర్, వలెపు ఉప్పలయ్య మల్లెల శ్రీకాంత్, కలగుంట్లలోకేష్, జూకాంటి సంపత్, పరేరమేష్, ఎండి బాబా పాల్గొన్నారు.



పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-రామన్నపేట

మండలంలోని ముని పంపుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2005-6 పదవతరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం సోమవారం స్థానిక పాఠశాలలో ఆవరణలో ఘనంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠాలు బోధించిన ఉపాధ్యాయులను పూర్వ విద్యార్థులను సన్మానం చేసి గౌరవించారు. విద్యార్థులు గత జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ ఆనందంలో మునిగిపోయారు. పూర్వ ప్రధానోపాధ్యాయులు కాచం వెంకటయ్య విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యాబుద్దులు నేర్పిన పాఠశాలను విద్యార్థులు ఎప్పటికీ మరచిపోవద్దన్నారు. విద్యార్థి దశలో జరిగిన లోపాలను మీ పిల్లలకు ఎదురవ్వకుండా చూడాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలన్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు ఆటా పాటలతో సంతోషంగా జ్ఞాపకాలు గుర్తుచేసుకున్నారు. ఇటీవల మరణించిన పూర్వ ప్రధానోపాధ్యాయులు రవీందర్‌కు, పూర్వ విద్యార్థి ఖలీల్‌కు సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రస్తుత ఉపాధ్యాయులు తిరుమల్‌రెడ్డి, పాఠశాల పూర్వ ఉపాధ్యాయులు రవీందర్, వెంకటస్వామి, రఘువీర్‌సింగ్, వెంకట్‌రెడ్డి, కవిత, శంభులింగం, సత్యబాబు, పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.





పాఠశాల ప్రారంభం నాటికి దుస్తులు అందించాలి

నవతెలంగాణ-పెన్‌పహాడ్

పాఠశాల పునఃప్రారంభం నాటికి ఏకరూప దుస్తులు అందించాలని ఏపీఎం అజయ్ కుమార్, మండల విద్యాధికారి రవి అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసించే విద్యార్థులకు అందించే ఏకరూప దుస్తులను మహిళా సంఘాల ద్వారా మండల కేంద్రంలో కుట్టిస్తుండగా కుట్టుమిషన్ కేంద్రాలను సోమవారం వారు పరిశీలించి మాట్లాడారు. విద్యాసంవత్సరం ప్రారంభానికి ముందే పూర్తిచేయాలని, దుస్తులు కుట్టడంలో నాణ్యత పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మహిళ సంఘాల మహిళలు, తదితరులు పాల్గొన్నారు.



హుండీ లెక్కింపు

మఠంపల్లి:మట్టపల్లి శ్రీ లక్ష్మీనరసింహుని ఆలయంలో సోమవారం హుండీ లెక్కింపు కార్యక్రమం నిర్వహించారు. దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ మహేందర్ కుమార్ పర్యవేక్షణలో సోమవారం లెక్కింపు నిర్వహించారు. 65 రోజులకు గాను మట్టపల్లి నరసింహునికి రూ.16 లక్షల 49 వేల 936, నిత్య అన్నము ద్వారా రూ.47 వేల 310, కల్యాణ 3 లక్షల 55, వేల 340 రూపాయలు, 16 లక్షల 25 వేల 586 రూపాయల ఆదాయం వచ్చినట్టు ఆలయ ధర్మకర్తలు చెన్నూరి మట్టపల్లి రావు, చెన్నూరు విజయ్ కుమార్, కార్యనిర్వాహణాధికారి సిరికొండ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

టీఎస్‌వైఏ రాష్ట్ర ఉపాధ్యక్షునిగా దేవరకొండ మస్తాన్

నవతెలంగాణ -శాలిగౌరారం



తెలంగాణ రాష్ట్ర స్టూడెంట్ యూత్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గా నల్గొండ జిల్లా శాలిగౌరారం మండలం పెర్కకొండారం గ్రామానికి చెందిన దేవరకొండ మస్తాన్ (జానయ్య) ను నియమించినట్లు %యూూ% రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు రింగు రాంబాబు తెలిపారు.అదేవిధంగా నల్గొండ జిల్లా %యూూ% అధ్యక్షులు గా శాలిగౌరారం మండలం బాలిశెట్టి గూడెం గ్రామానికి చెందిన తాటిపాముల నర్సింహా ను నియమించినట్లు రాంబాబు తెలిపారు.ఈ కార్యక్రమం లో నాయకులు ఇరుగు నరేందర్,మొల్గురి వీరస్వామి,దేవరకొండ సైదులు,లోకేష్,నవీన్ పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
మంగళవారం | మే 28. 2024 | www.navatelangana.com

ఓటు హక్కు వినియోగించుకున్న ప్రముఖులు



నవతెలంగాణ-నల్లగొండటౌన్

నల్లగొండ, ఖమ్మం, వరంగల్, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల సందర్భంగా సోమవారం జిల్లా కేంద్రంలో పలువురు ప్రముఖులు ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ స్టేషన్ నెంబర్ 543, ఆల్ఫా బాలికల జూనియర్ కళాశాల, నల్లగొండ నందు గ్రాడ్యుయేషన్ ఎమ్మెల్సీ ఓటును ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి, టీఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమాళ్ళ వెంకటేశం, సీనియర్ నాయకులు విద్యాసాగర్ రెడ్డి జిల్లా నాయకులుఉన్నారు. గుత్తా వెంకట్‌రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు గుత్తా అమిత్ రెడ్డి తన ఓటు హక్కును నల్గొండ పట్టణములోని ఆల్ఫా బాలికల కళాశాల, రామగిరి నందు వినియోగించుకున్నారు.

పెన్‌పహాడ్‌లో.. 73.79 శాతం పోలింగ్



నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన రెండు పోలింగ్ కేంద్రాలలో ఓటర్‌లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మొత్తం ఓటర్‌లు 2034గాను 1501ఓట్లు పోలైనట్లు అధికారులు తెలిపారు. 446 పోలింగ్ కేంద్రంలో 441 మంది పురుషులు 200 మంది స్త్రీలు, 447 కేంద్రంలో 621 పురుషులు 239 స్త్రీలు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. 73.79శాతం పోలింగ్ జరిగినట్లు అధికారులు షేక్ జావీద్, షేక్ మీరా తెలిపారు. కాగా పోలింగ్ శైలిని సిఐ సురేందర్ రెడ్డి, ఎస్ఐ పెరిక రవీందర్, రెవెన్యూ అధికారులు సుందరి మట్టయ్య, దైద స్వప్న తదితరులు పర్యవేక్షించారు.

పాత కక్షలతో యువకుడి దారుణ హత్య

- కేసును ఛేదించిన పోలీసులు
- నేరాలకు పాల్పడితే చట్టపరమైన శిక్షలు తప్పవు

ఎస్పీ రాహుల్ హెగ్డే



నవతెలంగాణ-సూర్యాపేట

పాత కక్షల నేపథ్యంలో ఓ యువకుడు దారుణహత్యకు గురైన ఘటన సూర్యాపేట మండలం టేకుమట్ల గ్రామ శివారులో ఈ నెల 23న చోటుచేసుకుంది. ఈ మేరకు సోమవారం స్థానిక ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఎస్పీ రాహుల్ హెగ్డే హత్యకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. నల్గొండ జిల్లా, కట్టంగూర్ మండలం, రామచంద్రపురం గ్రామానికి చెందిన మృతుడు నందికొండ వెంకన్న(25) 2022లో తన స్నేహితుడైన బెజవాడ రాజశేఖర్‌ను డబ్బుల పంచాయితీ విషయంలో హత్య చేసినాడు. అట్టి విషయంలో కట్టంగూర్ పోలీసు స్టేషన్‌లో హత్యచేసు నమోదు అయినది. బెజవాడ రాజశేఖర్ కుటుంబసభ్యులతో తనకు ప్రాణ హాని ఉన్నదని భావించిన వెంకన్న బెయిల్‌పై వచ్చి సూర్యాపేట మండలం టేకుమట్ల గ్రామంలో ఉన్న తన పెద్దమ్మ ఇంట్లో ఉంటున్నాడు. రాజశేఖర్ హత్యకు ప్రతీకారంగా గత 2 ఏండ్ల నుండి నందికొండ వెంకన్నను హతమార్చుటకు రాజశేఖర్ స్వంత అన్న అయిన బెజవాడ రమేష్, నందికొండ వెంకన్న ఇంకో స్నేహితుడైన ఖమ్మంపాటి సైదులు కలిసి వెంకన్న టేకుమట్ల గ్రామంలో ఉంటున్న విషయం తెలుసుకొని వెంకన్నను హత్య చేయుటకు రెక్కి నిర్వహించారు. కానీ వీలుపడలేదు. రాజశేఖర్‌ను 31-05-2022లో చంపినందున ఈ 'మే' నెలలో ఎలాగైన హత్య చేయాలని అనుకోని 21-05-2024 నుండి ప్రతిరోజు ఉదయం 07.00 గంటలకు రమేష్ యాక్టివ స్కూటీపై టేకుమట్లకు వచ్చి వెంకన్న వచ్చి వెళ్ళేది గమనించి రెక్కి నిర్వహించాడు. ఈ క్రమంలో ఈనెల 23వ తేదీన నందికొండ వెంకన్నను ఎట్లాగైన చంపుదామని అనుకోని బెజవాడ రమేష్, సైదులు కలిసి వెంకన్నను చంపేందుకు గాను సహకరించమని రాజశేఖర్ స్వంత బాబాయి అయిన బెజవాడ జానయ్యకు, బోడ సతీష్ కుమార్, ఇస్లావత్ సురేష్‌కు చెప్పగా వారు కూడా సరే అన్నారు. దీంతో 23వ తేదీన తెల్లవారు జామున మహేంద్ర సుప్రో వాహనంలో రమేష్, ఖమ్మంపాటి సైదులు, బోడ సతీష్ కుమార్, ఇస్లావత్ సురేష్, బెజవాడ జానయ్యలు ఉదయం 06.45 గంటల సమయంలో టేకుమట్ల క్రాస్ రోడ్డు వద్దకు చేరుకొని వెంకన్న గురించి ఎదురు చూశారు. ఉదయం 08.15 గంటలకు నందికొండ వెంకన్న తన మోటార్ సైకల్‌పై సూర్యాపేటకు వెళుతుండగా మార్గమధ్యంలో రాజుగారి తోట ఎదురుగా వచ్చిసరికి మహేంద్ర సుప్రో వాహనంతో వెంకన్నను వెనుక నుండి ఢీ కొట్టగా వెంకన్న మోటార్ సైకల్‌పై నుండి రోడ్డు ప్రక్కకు పడ్డాడు. వెంటనే వారు వెంకన్నను వాహనంలో బలవంతంగా ఎక్కించుకొని మోతే గ్రామశివారులోకి తీసుకెళ్ళి తాడుతో వెంకన్న మెడకు చుట్టి లాగి చంపారు. అక్కడే ఉన్న కర్రలను మృతదేహంపై వేసి పెట్రోల్ పోసి తగలపెట్టారు. కాగా టేకుమట్ల నుండి సూర్యాపేటకు వెళ్ళిన వెంకన్న తిరిగి ఇంటికి రాలేదని కుటుంబ సభ్యులు వెతకగా వెంకన్న మోటార్ సైకల్ రాయినిగూడెం గ్రామ శివారులో రాజుగారి తోట ఎదురుగా హైద్రాబాద్ నుండి విజయవాడ వెళ్ళే రోడ్డు ప్రక్కన పడి ఉండడాన్ని గమనించారు. అదేవిధంగా అక్కడ చెప్పులు, దస్తి కూడ ఉన్నదని గుర్తించిన కుటుంబ సభ్యులు సూర్యాపేట రూరల్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. వారు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. దర్యాప్తులో భాగంగా వెంటనే మూడు టీంలను ఏర్పాటు చేసి డాగ్ స్కాడ్, క్లూస్ టీంలను రప్పించి కేసు మిస్టరీని ఛేదించారు. నిందితులను అరెస్టు చేసి జుడీషియల్ రిమాండ్‌కు పంపినట్టు ఎస్పీ తెలిపారు. నేరాలకు పాల్పడితే చట్టపరమైన కేసులు, శిక్షలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఈ కేసును ఛేదించిన సూర్యాపేట డీఎస్పీ రవి, సిఐ సురేంధర్ రెడ్డి, సూర్యాపేట రూరల్ ఎస్ఐ బాలు నాయక్‌ను వారి సిబ్బందిని ఈ సందర్భంగా ఎస్పి అభినంధించారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పి నాగేశ్వరరావు, డిఎస్పీ రవి, సూర్యాపేట రూరల్ సిఐ, ఎస్సై తదితరులు ఉన్నారు.

ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికలు



మిర్యాలగూడ...

- మిర్యాలగూడ నియోజవర్గంలో 75శాతం ఓటింగ్ నమోదు

నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ నియోజకవర్గంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో 75 శాతం పోలింగ్ నమోదయింది. మిర్యాలగూడ నియోజవర్గంలో మొత్తం 24 320 ఓట్లు ఉండగా 17806 ఓట్లు నమోదు అయ్యాయి. ఇందులో 11,652 పురుషులు, 6154 మహిళలు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మొత్తంగా 75 శాతం నమోదు అయినట్లు అధికారులు తెలిపారు. మిర్యాలగూడ పట్టణ, మండల పరిధిలోని 9756 ఓట్లు ఉండగా 7342 ఓట్లు పోల్ అయ్యాయి. 73 శాతం ఓటింగ్ నమోదు అయింది. మాడుగుల పల్లి మండలంలో 1437 ఓట్లు ఉండగా 1145 ఓట్లు నమోదయ్యాయి.79.81 శాతం నమోదు కాగా దామరచర్ల మండలంలో 1840 ఓట్లు ఉండగా 1395 ఓట్లు పోల్ అవ్వగా 75.60% నమోదయింది అడవిదేవులపల్లిలో 375 ఓట్లకు గాను 252 ఓట్లు నమోదు కాగా 72 శాతం ఓటింగ్ శాతం నమోద యింది. వేములపల్లి మండలంలో 1170 ఓట్లుండగా 866 ఓట్లు నమోదు కాగా 74.02 శాతం నమోదు అయింది. నియోజవర్గ వ్యాప్తంగా 75% ఓటింగ్ నమోదు అయింది.



మిర్యాలగూడ...

ఓటు వేసిన ప్రముఖులు

నల్లగొండ, ఖమ్మం, వరంగల్ శాసనమండలి పట్టభద్రుల నియోజకవర్గం ఎన్నికల సందర్భంగా సోమవారం ప్రముఖులు తమ ఓటూ హక్కును వినియోగించుకున్నారు. జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ సీడీ. రవికుమార్ స్థానిక బకాల్వాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని పోలింగ్ కేంద్రంలో, నాగార్జున డిగ్రీ కళాశాల శాల పోలింగ్ కేంద్రాలలో మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు, ఎన్బిఆర్ ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్దార్థ, సంగారెడ్డి జిల్లా కొండాపూర్ ఎంపీడీఓ గార్లపాటి జ్యోతిలక్ష్మిలు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

చండూర్ : నల్లగొండ- ఖమ్మం- వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక సందర్భంగా డివిజన్ వ్యాప్తంగా జరిగిన పోలింగ్ ప్రశాంతంగా ముగిసినట్లు ఎన్నికల సహాయ రిటర్నింగ్ అధికారి సుబ్రహ్మణ్యం తెలిపారు. డివిజన్ పరిధిలో 74.24 శాతం పోలింగ్ నమోదైనట్లు తెలిపారు. చండూరు మండల వ్యాప్తంగా 2472 పట్టభద్రుల ఓటర్లకు గాను 1802 మంది ఓటర్లు వినియోగించుకున్నారు.పురుషులు 1592 గాను 1144 మంది ఓటుకు వినియోగించుకున్నారు.71.8శాతం, మహిళలు 880 గాను 658 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు.74.7 శాతంనమోదయింది.



చండూర్...

గట్టుప్పల్లో మొత్తం ఓటర్లు ...722 ఓటర్ల గాను 561 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు.77.7శాతం శాతం. పురుషులు 466 గాను 361మంది ఓటుకు వినియోగించుకున్నారు.77శాతం శాతం. మహిళలు 256 గాను200 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు.78శాతం శాతం నమోదయింది. రాత్రికి బ్యాలెట్ బాక్స్ లను నల్లగొండ జిల్లా కేంద్రంలోని స్ట్రాంగ్ రూం లకు తరలించనున్నట్లు ఆయన తెలిపారు. పోలింగ్ ప్రక్రియను తహశీల్దార్ దశరథ,సి ఐ వెంకటయ్య,ఎస్ ఐ సురేశ్ లు పర్యవేక్షించారు. కాగా జూన్ 5వ తేదీన ఎమ్మెల్సీ ఓట్ల లెక్కింపు జరగనున్నది.

మాడుగులపల్లి : ఉమ్మడి నల్లగొండ, ఖమ్మం,వరంగల్



పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలు మండలంలో ప్రశాంతంగా ముగిశాయి. మండల కేంద్రంలోని జెడ్పీ హైస్కూల్లో సోమవారం ఏర్పాటు చేసిన 506,507 రెండు పోలింగ్ స్టేషన్లో మొత్తం ఓట్ల



మాడుగులపల్లిలో ఓటేసిన సుధాకర్‌రెడ్డి

సంఖ్య 1437 ఉండగా ఉదయం 8 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు కొనసాగిన పోలింగ్‌లో 506 పోలింగ్ స్టేషన్లో పురుషులు 412 ఓట్లు, స్త్రీలు 180 ఓట్లు గాను,507 పోలింగ్ స్టేషన్లో పురుషులు 381ఓట్లు, స్త్రీలు 174 ఓట్లు నమోదయ్యాయి. మండలంలో మొత్తం 1437 ఓట్ల గాను 1147 ఓట్లు నమోదు కావడంతో



శాలిగౌరారం...

మొత్తం 79.8 శాతం ఓట్లు పోలైనట్లు తహసీల్దార్ పద్మ తెలిపారు.

ఓటు హక్కు వినియోగించుకున్న ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి

సోమవారం జరిగిన పట్టభద్రుల ఉప ఎన్నికలలో భాగంగా మాడుగులపల్లి మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ హై స్కూల్‌లో ఏర్పాటుచేసిన పోలింగ్ స్టేషన్ నెంబర్ 506లో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి ఓటుహక్కును వినియోగించుకున్నారు.

కట్టంగూర్: నల్లగొండ వరంగల్ ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్లు సోమవారం మండల కేంద్రంలో ప్రశాంతంగా ముగిశాయి. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రెండు పోలింగ్ కేంద్రాలలో 1874 ఓట్ల కు గాను 1360 ఓట్లు పోలైనట్లు తహసిల్దార్ గగులోతు ప్రసాద్ తెలిపారు. 936 మంది పురుషులు, 424 మంది మహిళలు పోలింగ్ లో పాల్గొన్నారు. మొత్తం 72.40 శాతం పోలింగ్ నమోదయినట్లు తెలిపారు.

శాలిగౌరారం : శాలిగౌరారం లో ఎమ్మెల్సీ ఎన్నికలు సోమవారం ప్రశాంతంగా జరిగాయి. మొత్తం 1807 ఓటర్లకు గాను 1259 మంది ఓటు వేశారు.69.6 శాతం శాతం మంది పట్టభద్రులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మధ్యాహ్నం వేళలో పెద్ద ఎత్తున ఓటర్లు బారులు తీసి క్యూ లైన్ లో ఇబ్బంది పడ్డారు. మహిళా ఓటర్లు ఓటింగ్ పట్ల అంతగా ఆసక్తి చూపలేదు. సెక్టర్ ఆఫీసర్ జమీల్,తహసీల్దార్ మహ్మద్ అన్వర్ హుస్సేన్, ఆర్ఐ నవీన్ కుమార్, ఎస్సై వి. ప్రవీణ్ కుమార్ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించారు.

తీన్మార్ మల్లన్న గెలుపు ఖాయం

- తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్



నవతెలంగాణ-నూతనకల్

ఉమ్మడి ఖమ్మం, వరంగల్, నల్లగొండ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న అత్యధిక మెజార్టీతో గెలుపు ఖాయమని తుంగతుర్తి శాసనసభ సభ్యులు మందుల ధీమా వ్యక్తం చేశారు. సోమవారం మండల కేంద్రంలో నిర్వహిస్తున్న ఎన్నికల సరళిని పరిశీలించారు అనంతరం విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలకు, ఉద్యోగాల భర్తీకి ప్రభుత్వం చేస్తున్న కృషి పట్ల పట్టభద్రులు ఆకర్షితులై కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న మొదటి ప్రాధాన్యత ఓటు వేస్తున్నారని ఆశాభావం వ్యక్తం చేశారు. త్వరలోనే హామీలను అమలు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగం సుధాకర్ రెడ్డి తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ తీగల గిరిధర్ రెడ్డి నాయకులు చురుకంటి చంద్రారెడ్డి పగిళ్ల అశోక్ రెడ్డి గోరుగంటి రామకిషన్ రావు బొడ్డుపెళ్లి అంజయ్య కట్ట మల్లారెడ్డి జట్టంగి గణేష్ దరిపల్లి వీరన్న, ఉప్పుల పాపయ్య పాల్గొన్నారు.

తీన్మార్ మల్లన్నకు మద్దతుగా సీపీఐ(ఎం) ప్రచారం



నకిరేకల్‌లో

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ నియోజకవర్గ కేంద్రంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు ఓట్లు వేయమని పోలింగ్ బూతుల ఆవరణలో సీపీఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల, మండల కార్యదర్శి రాచకొండ వెంకట గౌడ్, నాయకులు ఒంటెపాక వెంకటేశ్వర్లు, కొంటెపాక కృష్ణ, కొప్పుల అంజయ్య, మర్రి బక్కయ్య, మర్రి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

వేములపల్లి : నల్లగొండ ఖమ్మం వరంగల్ పట్టభద్రుల ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీఅభ్యర్థి తీన్మార్ మల్లన్నను గెలిపించాలని సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలో ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి పాదూరి శశిధర్ రెడ్డి మాట్లాడుతూ పెద్దల సభలో మల్లన్న లాంటి ప్రశ్నించే గొంతుక ఉండడం వల్ల పట్టభద్రులకు అన్ని విధాలా న్యాయం చేకూరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వేములపల్లి వైస్ ఎంపీపీ పాదూరు గోవర్ధన ,రొండి శ్రీనివాస్,పోలెబోయిన వరలక్ష్మి, మండల నాయకులు పాల్వాయి రాంరెడ్డి,కోడిరెక్క వెంకన్న,పతాని శ్రీను,వడ్డెగాని సైదులు పాల్గొన్నారు.

70 శాతం పోలింగ్ నమోదు



నవతెలంగాణ-మోతె

మండలంలోని స్థానిక జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో సోమవారం జరిగిన ఖమ్మం, వరంగల్, నల్గొండ ఎమ్మెల్సీ ఉపఎన్నికలో 1,528 ఓట్లకు గాను 1,097 మంది పట్టభద్రులు ఓట్లు వేసినట్లు అధికారులు తెలిపారు. అనగా 70 శాతం పోలింగ్ జరిగినట్లు తెలిపారు.

దేశానికి ఆదర్శమూర్తి రమాబాయి అంబేద్కర్

నవతెలంగాణ-చింతపల్లి

దేశానికి ఆదర్శం మూర్తి రమా బాయి అంబేద్కర్ అని బీజేపీ దళిత మూర్తి జిల్లా ఉపాధ్యక్షులు గాదరి జంగయ్య అన్నారు. సోమవారం మండలంలోని కురుమేడు, మాల్ వెంకటేశ్వర్ నగర్, చింతపల్లి తదితర గ్రామాల్లో పర్యటించి రమాబాయి అంబేద్కర్ జీవిత చరిత్ర గురించి మాట్లాడారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషిచేసి, అందరూ సమానులే అన్న నినాదం కోసం పోరాడి, మహిళలు ఇంటి వరకే కాదని, చట్టసభలో మాట్లాడే హక్కు వారికి కూడా ఉందని, రాజ్యాంగ రూపకర్త అడుగుల్లో నడిచిన మహా జగత్ జేత రమాబాయి అంబేద్కర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు పోలమోని అయోధ్య, 9వ వార్డు సభ్యులు బుర్రి యాదయ్య గౌడ్, కాంగ్రెస్ నాయకులు ముద్దం శేఖర్ గౌడ్, కురుమేటి డాన్ శీను,గోరటి శ్రీరాములు, కురుమేటి వెంకటరమణ రాజు, సాలయ్య పాల్గొన్నారు.

స్కూటీని ఢీకొన్న కారు

- భార్య మృతి ,భర్తకు తీవ్రగాయాలు

నవతెలంగాణ-భువనగిరిరూరల్

స్కూటీని కారు ఢీకొనగా స్కూటీపై ఉన్న దంపతుల్లో భార్య మృతిచెందగా.భర్తకు తీవ్ర గాయాలయ్యాయి.ఈ సంఘటన సోమవారం భువనగిరి మండలం అనాజిపురం గ్రామం వద్ద జరిగింది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.భువనగిరి మండలం పచ్చర్ల బోడు తండాకి చెందిన బానోతు బిక్కు(43),పద్మ(36) దంపతులు స్కూటీపై స్వగ్రామం నుండి భువనగిరికి బయలుదేరగా అనాజీపురం రోడ్డు వద్ద కారు ఢీకొట్టింది. దీంతో పద్మ అక్కడికక్కడే మృతి చెందగా,తీవ్ర గాయాలైన బిక్కును స్థానిక ఆసుపత్రికి తరలించారు.మెరుగైన చికిత్స నిమిత్తం హైదరాబాద్ కి తరలించారు.పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం భువనగిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.పద్మ దంపతులకు ఆరేండ్ల కూతురు ఉన్నట్లు గ్రామస్థులు తెలిపారు.పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.

సింగారంలో పూర్వ విద్యార్థుల సిల్వర్ జూబ్లీ సమ్మేళనం

నవతెలంగాణ-రాజపేట

మండలంలోని సింగారం గ్రామంలోని 1998- 1999 విద్యా సంవత్సరం గౌతమి స్కూల్ 5వ తరగతి పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం సిల్వర్ జూబ్లీ కార్యక్రమాన్ని రాజపేట మండలం సింగారం గ్రామంలో. ఘనంగా నిర్వహించారు.మొదటిసారిగా ప్రయివేట్ పాఠశాల ప్రాథమిక స్థాయి విద్యార్థులు ఇలాంటి కార్యక్రమానికి సింగారం పూర్వ విద్యార్థులు శ్రీకారం చుట్టారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పారుపల్లి వెంకటరెడ్డి, కర్ల రేణుక , ఏరువ సత్తిరెడ్డి, పాల్వాయి కరుణ, పంపు బాలనర్సయ్య ఉపాధ్యాయులుగా ఉన్నారు. 1998 -99 పూర్వ విద్యార్థులు సిల్వర్‌జూబ్లీ చేసుకుంటున్న పూర్వ విద్యార్థులు వంపు మహేందర్,మన్నె కనకయ్య, షేక్ షాదుల్‌బాబా, మరికొండ రాజు కొత్తజాల, బొమ్మకంటి. కరుణాకర్, కొత్తజాల కొన్యాల సంపత్‌రెడ్డి కొత్తజాల, జాప సురేష్, పంపు కనకయ్య, కోవూరు భాస్కర్‌రెడ్డి, దండె బాలచందర్, పబ్బోజు వెంకటాచారి, పోచంపల్లి సుధాకర్, వంపుస్వామి, తమ్మడి ప్రభాకర్,పాశం కవిత, కర్ల కవిత, గుర్రాల కవిత, కొన్నెకవిత, కడవేరుగుసరిత, ఇద్దెల శిల్ప,కోవూరు భార్గవి, బోనాల మహేశ్వరి,.మరిపల్లి సంతోషి ఆధ్వర్యంలో సిల్వర్ జూబ్లీ కార్యక్రమాన్ని విజయవంతముగా జరుపుకున్నారు.గురువులను సత్కరించి ఆశీర్వాదం పొందారు.సామూహిక భోజనాలు చేశారు. విద్యార్థి దశలో తీపి జ్ఞాపకాలను గుర్తుచేసుకొని ఆనందంగా గడిపారు. తాము చదువుకున్న సమయంలో నాటి పరిస్థితులు, ప్రస్తుత పరిస్థితులను గుర్తు చేసుకున్నారు.

బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి రాకేష్‌రెడ్డి గెలుపు ఖాయం



నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఉమ్మడి నల్లగొండ,వరంగల్,ఖమ్మం పట్టభద్రుల ఉపఎన్నికలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి, ఏనుగుల రాకేష్‌రెడ్డి గెలుపు ఖాయమని ఆ పార్టీ రాష్ట్ర నాయకులు బూడిద భిక్షమయ్యగౌడ్ తెలిపారు.ఆలేరు మండలకేంద్రంలో సోమవారం పోలింగ్ తీరును పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యావంతుడు రాకేష్‌రెడ్డి ఎమ్మెల్సీగా మంచి మెజార్టీతో గెలుస్తున్నారని, పట్టభద్రులందరూ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. పట్టభద్రుల నుండి రాకేశ్‌రెడ్డికి పెద్దఎత్తున ఆదరణ లభించిందన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ వస్పరి శంకరయ్య, బీఆర్ఎస్ మండల పట్టణ అధ్యక్షులు గంగుల శ్రీనివాస్,పుట్ట మల్లేశం, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ కుండే సంపత్, పోరెడ్డి శ్రీనివాస్, ఆడెపు బాలస్వామి, నాయకులు పత్తి వెంకటేష్, దయ్యాల సంపత్, అంజన్ కుమార్, సంతోష్ పాల్గొన్నారు.

విచారణ చేపడతాం

- డీఎస్పీ శివరాం రెడ్డి
- స్వతంత్ర అభ్యర్థి అశోక్‌కుమార్ అనుచరులు, కాంగ్రెస్ కార్యకర్తల మధ్య ఘర్షణ

నవతెలంగాణ-నల్లగొండటౌన్

నార్కట్‌పల్లి మండల కేంద్రంలో సోమవారం జరిగిన సంఘటనలో విచారణ చేపట్టి తగు చర్యలు తీసుకుంటామని డీఎస్పీ శివరాంరెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. డీఎస్పీ తెలిపిన వివరాల ప్రకారం... పట్టభద్రుల ఉప ఎన్నిక సందర్భంగా సోమవారం నార్కట్‌పల్లి నుండి 1 కి.మీ దూరంలో ఉన్న డోకూరి ఫంక్షన్ హాల్ వద్ద కొందరు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు భోజన ఏర్పాట్లు చేసుకుంటున్నారు. ఖమ్మం-వరంగల్-నల్గొండ పట్టభద్రుల నియోజకవర్గానికి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఎమ్మెల్సీ అభ్యర్థి పాలకూరి అశోక్ కుమార్ తన అనుచరు లతో కలిసి అక్కడికి చేరుకుని కాంగ్రెస్ కార్యకర్తలపై ఓటర్లకు డబ్బులు పంచుతున్నారని ఆరోపణలు చేశారు. ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, ఇండిపెండెంట్ పార్టీకి చెందిన పాలకూరి అశోక్ కుమార్ అనుచరుల మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. అనంతరం డోకూరి గార్డెన్‌ఫంక్షన్ హాల్ ఆవరణలో స్వతంత్ర అభ్యర్థి పాలకూరి అశోక్ కుమార్ అనుచరులు వీడియో తీస్తున్నారు. పెనుగులాటలో ఆ సమయంలో అశోక్ కుమార్ చెందిన 2 మొబైల్ ఫోన్‌లలో ఒకటి పాడైపోయింది. మరొకటి ఫంక్షన్ హాల్ ఆవరణలో తప్పిపోయింది. అనంతరం నార్కట్‌పల్లి పీఎస్ వద్దకు పాలకూరి అశోక్‌కుమార్ తన అనుచరులు వచ్చి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలపై వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతూ పీఎస్ ఎదుట సుమారు 20 నిమిషాల పాటు ధర్నా చేశారు.ఈ విషయమై ఇరువర్గాలు అంటే స్వతంత్ర అభ్యర్థి పాలకూరి అశోక్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నార్కట్‌పల్లి టౌన్ అధ్యక్షుడు జెర్రిపోతుల భరత్ ఒకరిపై ఒకరు చర్యలు తీసుకోవాలని వేర్వేరుగా ఫిర్యాదులు చేసుకున్నారని, విచారణ చేపట్టి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఓటు హక్కును వినియోగించుకున్న మాజీ ఎమ్మెల్సీ తేరా చిన్నప రెడ్డి



నవతెలంగాణ-పెద్దవూర

పట్టభద్రుల ఎంఎల్సీ ఎన్నికల సందర్భంగా పెద్దవూర మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ ఎస్‌లో సోమవారం మండలంలోని పినవూర గ్రామానికి చెందిన మాజీ ఎంఎల్సీ తేరా చిన్నపరెడ్డి ఓటు హక్కును వినియోగించుకున్నారు.


ఓటు హక్కును వినియోగించుకున్న పల్లె రవి

నవతెలంగాణ-చండూరు



వరంగల్, ఖమ్మం, నల్గొండ శాసనమండలి పట్టభద్రుల ఉపఎన్నిక సందర్భంగా స్థానిక జడ్పీహెచ్ఎస్ హైస్కూల్లో కల్లుగీత కార్మిక సంఘం కార్పొరేషన్ మాజీ చైర్మెన్ పల్లె రవికుమార్, చండూర్ మాజీ ఎంపీపీ పల్లె కళ్యాణి కుటుంబం తమ ఓటు హక్కును సోమవారం వినియోగించుకున్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు సుంకరి చంద్రశేఖర్ గౌడ్, సంగెపు మల్లేష్, వరికుప్పల సురేష్, వరికుప్పల నరసింహ, ఎండి రఫీ, సతీష్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

తీన్మార్ మల్లన్న గెలుపు ఖాయం




నవతెలంగాణ-చింతపల్లి

ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో తీన్మార్ మల్లన్న గెలుపు ఖాయమని కాంగ్రెస్ జిల్లా నాయకులు ఉప్పు శ్రీశైలం అన్నారు. సోమవారం ఎమ్మెల్సీ ఓట్లలో భాగంగా మండలంలోని ఆదర్శ మోడల్ పాఠశాలలో జరుగుతున్న ఎమ్మెల్సీ పోలింగ్ సరళని పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రశ్నించే గొంతుక బడుగు బలహీన వర్గాల ఆశా కిరణం తీన్మార్ మల్లన్న అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు బుర్రి కృష్ణయ్య గౌడ్, బుర్రి యాదయ్య గౌడ్, ముద్దం శేఖర్ గౌడ్, పోలమోని చంద్రశేఖర్, అనంతల వెంకటయ్య గౌడ్, కురుమేటి డాన్ శీను, గాదరి జంగయ్య, కురుమేటి అభిలాష్, యాచారపు యాదయ్య గౌడ్. తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్‌కేంద్రాన్ని సందర్శించిన మాజీ మంత్రి

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్



ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సందర్భంగా భువనగిరి పోలింగ్ కేంద్రాన్ని బీఆర్ఎస్ మాజీ మంత్రి గుంతకండ్ల జగదీష్‌రెడ్డి సందర్శించారు. ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటింగ్ సరళిని పరిశీలించారు. ఓటింగ్ వివరాలను స్థానిక నాయకులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మెన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్‌రెడ్డి, ఆలేరు మాజీ శాసనసభ్యులు బూడిద భిక్షమయ్యగౌడ్, బీఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్‌యాదవ్ పాల్గొన్నారు.